మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

శుక్రవారం 4 అక్టోబరు 2024 పేజీలు 8


## పనిచేయని వీవీ ప్యాట్లు హైదరాబాద్‌కు తరలింపు

### - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** పార్లమెంట్ ఎన్నికల సమయంలో పనిచేయని వీవీ ప్యాట్లను ఈ.సి.ఐ.యల్. హైదరాబాద్ కు తరలిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల ఈ.వీ.యం గోడౌన్ ను రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈవీఎం గోదాములో నెలసరి తనిఖీలో భాగంగా గోదాములో ఉన్న అన్ని ఈవీఎంలు, వీవీ ప్యాట్లను సమగ్రంగా పరిశీలించారు. అనంతరం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు 2024 పార్లమెంట్ ఎన్నికలలో పోలింగ్ సమయంలో పనిచేయని (8) వీవీ ప్యాట్లను సక్రమంగా పని చేయని వాటిని హైదరాబాద్‌లోని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్)కు సురక్షితంగా తరలించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ తహసీల్దార్ మల్లికార్జున్, ఎన్నికల విభాగం సూపరిడెంట్ నరేష్, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు, పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్ వరి కొనుగోలు కేంద్రాలు

# పకడ్బందీగా నిర్వహించాలి

### - సన్న రకం వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్

### - వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం ఎ.రేవంత్ రెడ్డి



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** గురువారం హైదరాబాద్ అంబేద్కర్ సచివాలయం నుంచి ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లు, డీఎస్సీ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ అపాయింట్మెంట్ ఆర్డర్ల ప్రక్రియను రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్ ఎస్పీలు అగ్రికల్చర్ మరియు మార్కెటింగ్, అధికారులతో నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీ.ఎస్ శాంతికుమారితో కలిసి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిచారు. నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నీ వీడియో కాన్ఫరెన్సు హాల్ నుండి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, అదనపు కలెక్టర్లు కె సీతారామారావు, దేవ సహాయం, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. వరి కొనుగోలు కేంద్రాల్లో కలెక్టర్లు పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. ఈ కాన్ఫరెన్స్లో సీఎం మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 60 లక్షల 73 వేల ఎకరాల్లో వరి ధాన్యం సాగు చేయబడిందని దాని కనుగుణంగా జిల్లాల వ్యాప్తంగా ఖరీఫ్ సీజన్ వరి కొనుగోలు కేంద్రాలు పకడ్బందీగా నిర్వహించాలి. వరి కొనుగోలు కేంద్రాలు పెంపు .రైతులకు ఇబ్బంది లేకుండా అధికారులు పూర్తిస్థాయి వరి కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లు చేయాలి, ఖరీఫ్ సీజన్ కు సంబంధించి వరి కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లు చేసుకోవాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు సూచించారు. జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాల నిర్వహణ బాధ్యతలు గల సహకార శాఖ ద్వారా, ఐకెపి, మెప్మా,కేంద్రాలు రాష్ట్రంలో 7000 పైగా ఏర్పాటు చేయనున్నట్లు, ప్రతి గ్రామంలో దొడ్డు రకం వరి ధాన్యం, సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు వేరువేరుగా ఏర్పాటు చేయాలని, అందుకు తగ్గ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు. వరి ధాన్యం ఎంఎస్పి ధర ఏ గ్రేడ్ రకానికి 2320, సాధారణ రకానికి 2300 గా ఉన్నదని, సన్న రకం వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ను రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తుందని సీఎం తెలిపారు. తెలంగాణ డీఎస్సీ 2024 ఫలితాల మెరిట్ ఆధారంగా ఎంపికైన ఉపాధ్యాయుల ఒరిజినల్ సర్టిఫికెట్లను వెరిఫికేషన్ ప్రక్రియను అత్యంత వేగవంతంగా పూర్తి చేసి ఈ నెల 9వ తేదీన ఉపాధ్యాయ నియామక పత్రాలను అందించేందుకు కలెక్టర్లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సీఎం కలెక్టర్లను ఆదేశించారు.

## వివరాలు రెండు పర్యాయాలు నమోదు కాకుండా జాగ్రత్తగా పరిశీలించాలి

### - ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి జి రవి నాయక్

**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** తెలంగాణ కుటుంబ గుర్తింపు కార్డు సర్వేలో భాగంగా పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించిన అంజనగిరీ, గ్రామము, వనపర్తి మున్సిపాలిటీ 10వ వార్డులో కుటుంబ వివరాలసేకరణ పకడ్బందీగా నిర్వహించాలని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.రవి నాయక్ ఆదేశించారు. వనపర్తి జిల్లాలో గురువారం నుండి ప్రారంభమైన ఇంటింటి సర్వేను జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి పరిశీలించారు. ముందుగా అంజనగిరి గ్రామంలో పరిశీలించిన ఆయన మున్సిపాలిటీలోని 10వ వార్డు నాగవరంలో సైతం పరిశీలించారు. జె.జయమ్మ అనే యజమాని ఇంటి వివరాల నమోదును ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రభుత్వం ద్వారా పోయినా డేటా బెస్‌లో పరిశీలన చేశారా అని టీమ్ లీడర్‌ను అడిగారు. డేటా బేస్ లో పేర్లు ఉన్న వారికి ఫారం 1లో పేర్లు నమోదు చేసుకొని డేటా బేస్‌లో పేర్లు లేని వారి వివరాలు ఫారం 2లో నమోదు చేస్తున్నట్లు తహసిల్దార్ రాజు వివరించారు. వివరాలు డబుల్ కాకుండా జాగ్రత్తగా పరిశీలించి చేయాలని ప్రత్యేక అధికారి సూచించారు. మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, టీమ్ లీడర్లు తహసిల్దార్ రాజు, రమేష్ రెడ్డి సర్వేలో పాల్గొన్నారు



## అన్ని సంక్షేమ పథకాలకు ఒకే కార్డు

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి - వన్ ఫ్యామిలీ వన్ కార్డుకు శ్రీకారం

### - పైలట్ ప్రాజెక్టుగా మహబూబ్‌నగర్‌లోని 37వ వార్డు (సద్దలగుండు ప్రాంతం)

### - డిజిటల్ కార్డు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే




**పాలమూరు మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో అర్హులైన వారు ఎక్కడ ఉన్నా వారికి సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందించేందుకే "తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డు"కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు శ్రీకారం చుట్టిన్నట్లు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. వన్ ఫ్యామిలీ వన్ డిజిటల్ కార్డులి సర్వే కార్యక్రమాన్ని మహబూబ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సద్దలగుండు 37వ వార్డులో గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. పైలట్ ప్రాజెక్టుగా మహబూబ్ నగర్ మున్సిపాలిటీ లోని సద్దలగుండు ను ఎంపిక చెందినట్లు ఆయన చెప్పారు, ఈరోజు నుంచి వచ్చే 5 రోజుల పాటుగా అధికారులు ఇంటింటికి వచ్చి ప్రజల యొక్క సమాచారం సేకరించి పూర్తి సమాచారాన్ని నిక్షిప్తం చేస్తారని, ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం నిజమైన లబ్దిదారులకు అందించేందుకు ఈ కార్డు ఉపయోగపడుతుంది అని ఆయన అన్నారు. ఆరోగ్య శ్రీ, రైతు రుణమాఫీ, రైతు బంధు, రేషన్ సరుకులు, పెన్షన్ ఇలా ఎన్నో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలకే అందించే ఉద్దేశంతో ఈ సర్వే చేస్తున్నామని ఆయన చెప్పారు. ప్రతి కుటుంబానికి చెందిన సభ్యుల అన్ని వివరాలు ఒకే కార్డులో పొందుపరిచి అందించేందుకు ఈ సర్వే చేస్తున్నామని, రాజస్తాన్ లాంటి రాష్ట్రం లో ఇప్పటికే ఈ ప్రక్రియ విజయవంతంగా నిర్వహిస్తున్నారని అదే విధంగా మన రాష్ట్రంలో కూడా డిజిటల్ కార్డు అందుబాటులో తెచ్చేందుకు ఈ రోజు సర్వే కార్యక్రమం ప్రారంభమైంది అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ స్వప్న లక్ష్మణ్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, మహబూబ్ నగర్ అర్బన్ తహసీల్దార్ ఘన్సీరాం, గ్రామీణ తహసీల్దార్ సుందర్ రాజ్ , డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, రాములు యాదవ్, అజ్మత్ అలి, ఫయాజ్ పాల్గొన్నారు.

## కుటుంబ సర్వేను పగడ్బందీగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపెట్ మేజర్ న్యూస్:** తెలంగాణ డిజిటల్ కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అతి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ ఫ్యామిలీ కార్డు కోసం పైలెట్ ప్రాజెక్టు కింద నారాయణపేట జిల్లాలో ఎంపిక చేసిన మక్తల్ నియోజకవర్గంలోని కొత్తపల్లి గ్రామం, నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు, నారాయణపేట నియోజకవర్గం లోని దామరగిద్ద మండలం అయ్యవారిపల్లి గ్రామంలో గురువారం కొనసాగుతున్న ఇంటింటిసర్వేను ఆమె పరిశీలించారు. ముందుగా ఊట్కూరు మండలం కొత్తపల్లి గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్ ఇంటింటి సర్వే ను ఎన్ని బృందాలతో చేపడుతున్నారని, సర్వే నమోదులో ఏమైనా సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని ఆమె సర్వే బృంద సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీ సెక్రెటరీ, అంగన్వాడీ కార్యకర్తతో పాటు మరో ఇద్దరు సిబ్బందితో కలిపి మొత్తం 10 బృందాలు సర్వే చేస్తున్నట్లు ఉట్కూర్ ఎంపీడీవో కలెక్టర్‌కు తెలిపారు. గ్రామంలో 172 కుటుంబాల ఆధారంగా సర్వే జరుగుతోందని, కొత్త కుటుంబాల వివరాలను ఆధార్ కార్డు ద్వారా నమోదు చేస్తున్నట్లు సర్వే బృందం కలెక్టర్ కు వివరించారు. కుటుంబంలో పెద్ద వయసు కలిగిన మహిళా ఉంటే ఆమె పేరునే ప్రామాణికంగా తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కొత్తపల్లి గ్రామానికి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విశాలాక్షి సూపర్ వైజర్‌గా ఉన్నారని, సర్వే ఫాంలలో ఆమె సంతకాలు ఉండేలా చూసుకోవాలని సర్వే సిబ్బందికి ఆమె చెప్పారు. తమ గ్రామానికి రోడ్డు వేయించాలని గ్రామస్తులు కొందరు కలెక్టర్ ను కోరగా, సానుకూలంగా స్పందించిన ఆమె సంబంధిత అధికారులకు సమస్య గురించి చెప్పాలని ఎంపీడీవోకు సూచించారు. అనంతరం కలెక్టర్ నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని పైలెట్ వార్డు అయిన 15 వ వార్డులో ఓ ఇంటికి వెళ్లి డిజిటల్ సర్వే తీరును పరిశీలించారు. గ్రామాల్లో, పట్టణ ప్రాంతాల్లో నిర్వహించే సర్వేలో ఏమైనా వ్యత్యాసం ఉందా అని సర్వే ఫామ్ ను చూశారు. ఎలాంటి తప్పులు లేకుండా సర్వే చేయాలని బృందాన్ని ఆదేశించారు. అక్కడి నుంచి కలెక్టర్ మరో పైలెట్ గ్రామమైన దామరగిద్ద మండలంలోని అయ్యవారిపల్లి ని సందర్శించి అక్కడా కొనసాగుతున్న సర్వేను పరిశీలించి, అధికారులకు సిబ్బందికి తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. ఆ గ్రామంలో 85 కుటుంబాల సర్వేకు నాలుగు బృందాలను ఏర్పాటుచేసి సర్వేను కొనసాగిస్తున్నట్లు ఆ మండల సూపర్ వైజర్ అయిన ఆర్డిఓ మధుమోహన్ కలెక్టర్ కు వివరించారు. గ్రామంలో 85 కుటుంబాలే ఉన్నా అదనంగా కొత్తగా మరో 13 కుటుంబాల సర్వే కూడా చేస్తున్నట్లు సర్వే

మిగతా 2లో

## కుటుంబ సర్వేను పగడ్బందీగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

సిబ్బంది తెలిపారు. పైలెట్ కింద ఎంపికైన గ్రామలు, వార్డులో ఏ ఒక్క కుటుంబం మిస్ కాకుండా సర్వే చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామానికి చెందిన వృద్ధురాలైన బసమ్మకు ఆధార్ కార్డు లేని కారణంగా పింఛన్ రావడం లేదని ఓ యువకుడు బసమ్మను తీసుకువచ్చి కలెక్టర్‌కు చూపించాడు. బసమ్మకు పింఛన్ ఎందుకు రావడం లేదో , ఆధార్ కార్డు ఎందుకు ఇవ్వలేదో తెలుసుకుని వివరాలు తనకు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆ మండల ఎంపీడీవోను ఆదేశించారు. అయితే సర్వే గురించి ఆయా గ్రామాలలో సర్వే ఎందుకోసం జరుగుతుందో తెలుసాని కలెక్టర్ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆయా కార్యక్రమాలలో ఉట్కూర్ ఎంపీడీవో ధనుంజయ గౌడ్, ఎంపీ ఓ లక్ష్మీ నరసింహ, నారాయణపేట మున్సిపల్ కమిషనర్ సునీత, దామరగిద్ద ఎంపీడీవో సాయి లక్ష్మి, ఎంపీఓ, పంచాయతీ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐపిసి ఈవెంట్‌లో పాల్గొన్న డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి

**గోపాలపేట మేజర్‌న్యూస్:** తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూర్‌లో నిర్వహించిన ఏఐపిసి ఈవెంట్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఏఐపిసి మెడికల్ విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి పాల్గొన్నారు జాతిపిత మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని కోయంబత్తూర్ లో నిర్వహించిన ఏఐపిసి ఈవెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐపిసి చైర్మన్ ప్రవీణ్ చక్రవర్తి మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి చిదంబరం ప్రధానమంత్రి మోడీ మాజీ సలహాదారులు డాక్టర్ రతిన్ రాయ్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఆదిత్య రెడ్డి పాల్గొన్నట్లు తెలిపారు

## డిజిటల్ సర్వేను పక్కగా చేపట్టాలి

### - స్పెషల్ కలెక్టర్ రవి కుమార్

### - బోయాపూర్లో డిజిటల్ సర్వేను పరిశీలించిన స్పెషల్ కలెక్టర్ రవి కుమార్



**బిజినపల్లి మేజర్ న్యూస్:** గ్రామాల్లో చేపడుతున్న డిజిటల్ సర్వేను తప్పులకు తావులేకుండా పక్కగా చేపట్టాలని ఉమ్మడి జిల్లా స్పెషల్ కలెక్టర్ రవిక మార్ అన్నారు. మండలంలోని బోయాపూర్ గ్రామంలో గురువారం పైలెట్ ప్రొగ్రాంగా ఆర్డీవో సురేష్ ప్రారంభించిన డిజిటల్ సర్వే కార్యక్రమాన్ని స్పెషల్ కలెక్టర్ రవి కుమార్ పరిశీలించి మాట్లాడారు. ఇంటింటికి తిరిగి ప్రతి కుటుంబ సభ్యుడి వివరాలతో పాటు ఫార్మాట్ పేర్కొన్న సమాచారాన్ని పారదర్శంగా నమోదు చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ కార్యకర్తలు, రెవెన్యూ, పంచాయతీ శాఖల అధికారులు సమన్వయంతో సకాలంలో సర్వే పూర్తి చేసి ఉన్నతాధికారులకు నివేదిక అందజేయాలని ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దారు జనుంపల్లి శ్రీరాములు, ఎంపీడీఓ కతలప్ప, ఎంపీవో నరసింహులు, పంచాయతీ కార్యదర్శి సుస్మీత, దాసర్ల సైదులు తదితరులు ఉన్నారు.

## కుచ్చర్‌కల్‌లో అంతర్గత మురుగు నీటి కాలువకు భూమి పూజ



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండల పరిధిలోని కుచ్చర్ కల్ గ్రామంలో గురువారం అంతర్గత మురుగు నీటి కాలువకు భూమి పూజ చేసి న్నట్లు ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మోటె సత్తయ్య తెలిపారు. ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి సహకారంతో 10 లక్షల రూపాయల ఎస్ డీఎఫ్ నిధులతో అంతర్గత మురుగు నీటి కాలువకు భూమి పూజ చేసి న్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కృషితో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నట్లు మోటె సత్తయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వివిధ పార్టీల నాయకులు, యువకులు తదితరులు ఉన్నారు.

## ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వేను సమర్థవంతంగా పూర్తి చేయాలి

### - స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస రావు



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వేను సమర్థవంతంగా పూర్తి చేయాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస రావు అధికారులకు ఆదేశించారు. గురువారం కేటీదొడ్డి మండలంలోని మైల గడ్డ గ్రామంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ సర్వే తీరును పరిశీలించారు. డిజిటల్ కార్డ్ ల జారీ కోసం పైలెట్ ప్రాజెక్టు కార్యక్రమం కింద చేపడుతున్న ప్రయోగాత్మక ఇంటింటి సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా ప్రతి ఇంటింటికి వెళ్లి వారి పూర్తి సమాచారాన్ని సర్వే ఫారంలో నమోదు చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఇంటి యజమాని గా మహిళా పేరు ఉండాలని, తదుపరి కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయాలని సూచించారు. సర్వేను పకడ్బందీగా తప్పులు లేకుండా కుటుంబం లో ఎంత మంది ఉన్నారో, వారి వివరాలు నమోదు చేయాలని అన్నారు.వివరాలు సేకరించిన అనంతరం కుటుంబ సభ్యుల ఫోటోలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎం.పి.డి.ఓ కృష్ణ మోహన్ ,ఇంచార్జ్ తహసీల్దార్ శివ శంకర్,ఆర్.ఐ దేవేందర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్ రెడ్డి, అంగన్వాడీ టీచర్స్,తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్ర తహసిల్దార్‌ను సన్మానించిన తెరాస మండల నాయకులు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రం లోని గురువారం నాడు దేవరకద్ర నూతన తహల్‌సిల్ దార్ కృష్ణాయను తెరాస నాయకులు మాజీ ఎంపీపీ శ్రీకాంత్ యాదవ్ మాజీ మార్కెట్ చైర్మన్ దొబ్బాలి ఆంజనేయులు. యవనాయకులు గుంతాపల్లి ఆంజనేయులు కలిసి సలవుతో సత్కరించి. ఘనంగా నిర్వహించారు తదితరులు.పాల్గొన్నారు.

## భారీగా భవాని మాత ఊరేగింపులు



**నారాయణపేటలో టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో గతం మాదిరిగానే శరన్నవరాత్రి ఉత్సవాలు బ్రహ్మాండంగా ప్రారంభించబడ్డాయి. ఇంతకు ముందు కన్నా చాలా ఎక్కువగా దాదాపు 22 భవాని మాత విగ్రహాలను ఆయా ఆలయాల్లో మరియు సెంటర్లలో బెండలు వేసి ప్రతిష్టించినారు. యధావిధిగా స్థానిక చౌక్ సెంటర్లో సరాబజార్లోని బసవేశ్వర దేవాలయంలో అతిపెద్ద పిండాల్లో భవాని మాత విగ్రహాన్ని అంబేద్కర్ చౌరస్తా దగ్గర గన్షామ్ దాల్ మిల్ దగ్గర నుండి సన్నాయి మేళాలతో ఊరేగింపుగా బయలుదేరగా సత్యనారాయణ చౌదరి జనాన్ని ఉద్దేశించి ప్రవచనం జరిగిన తర్వాత వీర సావర్కర్ చౌరస్తాలో భవాని మాత విగ్రహానికి మాజీ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ గులాబీమాలతో స్వాగతం పలికారు. ఇంకా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర తండర్స్ భాయ్ వాళ్లు, డిగ్రీ కళాశాల పక్కన వాల్మీకి సంఘం వారు, మెయిన్ రోడ్డులో శ్రీ ఫ్రెండ్స్ వాళ్లు, మడి ఈశ్వర్ మందిర్ %ు% దూల్పేట్ అంబా భవాని మందిర్ దగ్గర దగ్గర ఎస్ ఎస్ కే సమాజ్ వారు, పళ్ళ పరిమళగిరి దగ్గర యువ ఫ్రెండ్స్ వారు, బహార్ పేట్‌లో, చౌడమ్మ మందిర్లో, మొత్తం కలిపి 22 సెంటర్లలో భవాని విగ్రహాలను ప్రతిష్టించగా, శక్తిపీఠం దగ్గర రోజు వారి ప్రవచనాలను ఏర్పాటు చేశారు.

## దేవి శరన్నవరాత్రి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** దేవి శరన్నవత్రులు దుర్గాదేవి ఒక్కోరోజు ఒక్కో విధంగా భక్తులకు దర్శనం ఇస్తు దేవీ మాతను పూజించడానికి భక్తులు ఎంతో నిష్టగా ప్రతిదినం అమ్మవారిని దర్శించుకొని నవరాత్రి దుర్గా దేవి ఉత్సవానికి ప్రాతినిధ్యం వహిస్తుంది, అమ్మవారి ఆశీస్సులు నారాయణపేట ప్రజలకు ఎప్పుడు ఉండాలని సుఖ శాంతులతో చల్లని దీవెనలు కలిగి ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలోనూ నవరాత్రుల వేళలో జరుపుకొనే బతుకమ్మ పండగ ఉత్సవాల శుభాకాంక్షలు తెలియజేశారు

## బాలత్రిపుర సుందరి దేవిగా అమ్మవారు దర్శనం





**గోపాలపేట మేజర్‌న్యూస్:** శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మొదటి రోజు అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చారు శ్రీ చెన్నకేశవ ఆలయంలో నిర్వహిస్తున్న నవరాత్రుల ఉత్సవాలు సందర్భంగా అమ్మవారికి అలంకరణ పంచామృత అభిషేకము పుణ్యాహవాచన గణపతి పూజ నగర పూజ అష్టదిక్పాలకుల పూజ అష్టోత్తర శత నామార్చన సాయంత్రం అమ్మవారికి సహస్రనామ కుంకుమార్చన పూజలు నిర్వహించారు పూజలు ఆగమ రంగాచార్యులు ఆగమ గోపాలాచార్యులు రాఘవేంద్ర చార్యులు పూజలు నిర్వహించారు

## శ్రీ కురుమూర్తి స్వామి ఆలయ నూతన చైర్మన్‌గా జి గోవర్ధన్ రెడ్డి ఎన్నిక



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** పేదల తిరుపతిగా ప్రఖ్యాతిగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థాన నూతన కార్యవర్గానికి ఆమోదం తెలిపి, జీవో విడుదల చేసిన ప్రభుత్వం. కురుమూర్తి దేవస్థానం నూతన చైర్మన్ గా నియమితులైన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గౌని గోవర్ధన్ రెడ్డి కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని, కాంగ్రెస్ పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గౌని గోవర్ధన్ రెడ్డి ని కురుమూర్తి దేవస్థాన చైర్మన్ గా, మిగితా నాయకులను డైరెక్టర్లుగా నియామకం చేయించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి జిఎంఆర్‌కు శ్రీరాజాసోం భూపాల్‌కు కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు నూతనంగా ఎన్నికైన కురుమూర్తి స్వామి ఆలయ చైర్మన్ జి గోవర్ధన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు

## బాదేపల్లి ఏఎంసి చైర్ పర్సన్ గా జ్యోతి అల్వాల్ రెడ్డి : 9న ప్రమాణస్వీకారం



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** జడ్చర్ల బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా మిడ్జిల్ మండలానికి చెందిన తంగెళ్ల జ్యోతి రెడ్డిని, వైస్ చైర్మన్ గా జడ్చర్ల మండలం మాచారం గ్రామానికి చెందిన రాజేందర్ గౌడ్ ఎంపిక అయ్యారు. ఈ మేరకు గురువారం వ్యవసాయ శాఖ సంచాలకులు నూతన కమిటీకి సంబంధించి 14 మంది పేర్లను ఉత్తర్వుల ద్వారా జారీ చేశారు. ఈనెల తొమ్మిదిన ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా సునీల్ సాంక్ల, వనం కృష్ణయ్య, మూడవత్ రాజు నాయక్, కురుమిద్దె యాకోబ్, సి.లక్ష్మయ్య, ఎండి. ఖాజా అలీముద్దీన్, బొల్గమ్ సత్యనారాయణ, నల్ల నారాయణరెడ్డి, కొంగలి యాదయ్య, ద్యాప శ్రీనివాస్ రెడ్డి, యం. బంగారయ్య, శివ్వ కిషోర్ కుమార్, పేర్లు ఉన్నాయి. వీటితోపాటు బాదేపల్లి పిఎసిఎస్ చైర్మన్, డిస్టిక్ మార్కెటింగ్ ఆఫీసర్ మహబూబ్నగర్, ఏడిఏ జడ్చర్ల, బాదేపల్లి మున్సిపల్ చైర్మన్ సభ్యులుగా ఉంటారని పేర్కొన్నారు.

## నేటి నుండి నవ నాగ ప్రతిష్ట మహోత్సవాలు



**కోస్గి మేజర్‌న్యూస్:** దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ చౌడేశ్వరి మాత ఆలయ ప్రాంగణంలో నవ నాగ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు తొగుట వీర క్షత్రియ సంఘం సభ్యులు మంచాల బాలరాజ్, పొస లక్ష్మీనారాయణ, వెంకటేష్, నర్సింలు, అజయ్ ఇతరులు తెలిపారు. గురువారం కరపత్రాన్ని విడుదల చేసిన అనంతరం ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నవ నాగ ప్రతిష్టాపన కార్యక్రమాలతోపాటు దీపారాధన, మహాగణపతి పూజ, అర్చన, అగ్ని ప్రతిష్ట, ధన్యాదివాసం, మంగళహారతి, సర్ప హోమం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని ప్రజలు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు.

## ఒకే రాష్ట్రం ఒకే డిజిటల్ కార్డు



**అచ్చంపేట, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఒకే రాష్ట్రం ఒకే డిజిటల్ కార్డు సర్వే కార్యక్రమం గురువారం అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు మోడల్ సర్వే నిర్వహిస్తున్నట్లు మునిసిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటింటి సర్వేలో కుటుంబ సభ్యుల ఆమోదం మేరకు వారి ఫోటోలను అప్లోడ్ చేయడం జరుగుతుందని దీనివల్ల ప్రజలకు ఎంతో ఉపయోగం జరుగుతుందని అన్నారు గురువారం చేపట్టిన సర్వేలో మున్సిపల్ చైర్మన్‌తో పాటు కమిషనర్ శ్యాంసుందర్, కార్యాలయ సిబ్బంది, వార్డు కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

## చెంచు కూలి ఆచూకీ కోసం అడవిలో గాలింపు



**లింగాల,మేజర్ న్యూస్ :**అడవి ఉత్పత్తులు సేకరించడానికి వెళ్లిన చెంచు గిరిజన కూలి నిమ్మల శంకర్ గల్లంతైన ఘటనలో అతని కోసం చెంచు గిరిజనులు పోలీసులు, ఫారెస్ట్ అధికారులతో కలిసి గురువారం అడవిలో గాలింపులు జరిపిన అతని ఆచూకీ లభించలేదు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఎర్ర పెంట గ్రామానికి చెందిన నిమ్మల శంకర్ శ్రీరంగాపూర్ గ్రామానికి చెందిన కృష్ణ అనే వ్యక్తితో కలిసి శనివారం అడవి ఉత్పత్తులు సేకరించడానికి సలేశ్వరం వెళ్లే దారి నుంచి ఎంద్రకాయ సేలిమి గుట్ట వైపుకు వెళ్లారు. శనివారం రాత్రి ఇద్దరూ అడవిలోనే పడుకున్నారు. ఉదయం లేచి చూసేగారు సరికి నిమ్మల శంకర్ కనిపించకపోవడంతో కృష్ణ చుట్టుపక్కన వెతికిన లాభం లేకపోవడంతో అతను తిరిగి ఆదివారం సాయంత్రం ఎర్ర పెంట గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులకు తెలిపాడు. కృష్ణ ఇచ్చిన సమాచారం మేరకు నిమ్మల శంకర్ కోసం కుటుంబ సభ్యులు ఆదివారం నుంచి అడవిలో వెతుకుతున్న ప్రయోజనం లేకపోవడంతో పోలీసులు ఫారెస్ట్ అధికారులకు సంప్రదించారు. గురువారం ఫారెస్ట్, పోలీస్ అధికారులతో కలిసి అడవిలో పలు చోట్ల వెతికిన ఆచూకీ దొరకలేదు. బాధితుడికి భార్య నిమ్మల లక్ష్మమ్మ, ఐదుగురు పిల్లలు ఉన్నారు.

## రెండవ రోజు కొనసాగిన సత్యశోధన పాదయాత్ర



**ఆలంపూర్ మేజర్ న్యూస్ :** గాంధీ జయంతి రోజున ప్రారంభమైన బాపు బాటలో సత్యశోధన యాత్ర రెండవ రోజు ఇమాంపూర్ మీదుగా కొనసాగి బుడ్డిపాడు ఆంజనేయ స్వామి వారి దర్శనం చేసుకొని ఉండవెల్లి గ్రామానికి చెరుకోగా జోగులాంబ గద్వాల జిల్ల పిఆర్‌టియు ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ , ఉండవెల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ, వెంకట్ రెడ్డి, కోటీశ్వర్ రెడ్డి, శివశంకర్ గౌడ్, ఆర్యవైశ్య సంఘ నాయకులు ఇల్లూరు వెంకట్రామయ్య శెట్టి, చిలుకూరు రమేష్ గుప్త, చిలుకూరు వేణుగోపాల్ స్వాగతం పలకడం జరిగినది సాయంత్రం జరిగిన సభలో పలువురు వ్యక్తులు గాంధీజీ జీవిత విశేషాలను తెల్పి యువత దురలవాట్లకు దూరంగి ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలకు నైతిక విలువల గురించి మానవ సంబంధాలను గురించి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని విశ్రాంత విధ్యాధికారి శివార్చకుల విజయకుమార్ మరియు ఇల్లూరు వెంకట్రామయ్య శెట్టి పిలుపునిచ్చారు .

## ఉపాధ్యాయురాలుగా ఎంపికైన శారదను సన్మంచిన నాయకులు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దేశాయ్ పల్లి గ్రామానికి చెందిన శారద మొదటి ప్రయత్నం లోనే డీఎస్సీ లో ఎస్ జి టీ గా జిల్లా లో ఓపెన్ కేటగిరిలో 28వ ర్యాంకు సాధించి ఉపాధ్యాయురాలుగా ఎంపిక కావడం పట్ల సీపీఎం మండల బృందం వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగ సీపీఎం మండల కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం అంటే ఎంతో కష్ట పడి చదివితే తప్పా వచ్చే అవకాశం లేదని అన్నారు. పోటీ ప్రపంచంలో గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాల లో చదివి ఓపెన్ కేటగిరిలో ఉద్యోగం సాధించి యువతకు ఆదర్శంగా నిలిచి ఉపాధ్యాయు రాలుగా సమాజానికి ఉపయోగ పడే మంచి పౌరులను తయారు చేయాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో అంజిలయ్య గౌడ్ , లాలప్ప, ఆంజప్ప, రాములు వారి తల్లి తండ్రులు లాలప్ప, వెంకటేశ్వమ్మ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయి

### - కోస్గిలో ప్రారంభమైన 68వ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలు



**కోస్గి మేజర్ న్యూస్:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో భాగంగా 68 వ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బార్ల విజయకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని పది ఉమ్మడి జిల్లాల జట్లు బాల బాలికల విభాగాలలో పోటీలు జరగడం శుభసూచకమని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడమే కాకుండా శారీరక దృఢత్వాన్ని కొనసాగేలా చేస్తుందన్నారు. ప్రతి క్రీడాకారుడు కిడాస్ఫూర్తిని ప్రదర్శిస్తూ ప్రత్యర్థి జట్లతో తలపడాల్సి ఉంటుందన్నారు. గ్రామీణ క్రీడల పట్ల తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. ముఖ్యమంత్రి క్రీడలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ అధిక నిధులు కేటాయించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణలోని పది ఉమ్మడి జిల్లాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్న హ్యాండ్ బాల్ పోటీలు కోస్గి ఇలాంటి పట్టణంలో జరగడం హర్షించదగ్గ విషయం అన్నారు. గతంలో కోస్గిలాంటి ప్రాంతాలలో వాలీబాల్, క్రికెట్ పట్ల యువత ఎక్కువగా ముగ్గు చూపేవారని, నేడు ఆటలాడేందుకు కనీస వసతులు లేకపోవడం పట్ల నాణ్యమైన క్రీడాకారులు తయారు పాలేకపోతున్నారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నియోజకవర్గానికి చెందినవారు కావడం నిజంగా అదృష్టమని, నియోజకవర్గంలో క్రీడాకారంగా ఏర్పాటుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలు కొనసాగేందుకు సహకరించిన ప్రజా ప్రతినిధులకు, ఫిజికల్ డైరెక్టర్లను సన్మానించారు. అనంతరం జరిగిన పోటీలలో మహబూబ్ నగర్-నిజామాబాద్ బాలికల పోటీలలో మహబూబ్ నగర్ జట్టు 15-3 తేడాతో,వరంగల్-నల్గొండ బాలికల పోటీలలో %ూతీజఅఅం% 9-1 తేడాతో,( బాలికల విభాగంలో) ఆదిలాబాద్-కరీంనగర్ జట్లు తలపడగా ఆదిలాబాద్ జట్టు8-6తేడాతో,బాలుర విభాగంలో ఆదిలాబాద్-కరీంనగర్ తలపడగా5-10తేడాతో కరీంనగర్ జట్టు గెలుపొందింది.బాలుర విభాగంలో మహబూబ్ నగర్-హైద్రాబాద్ జట్లు పోటీ పడగా మహబూబ్ నగర్ 9-10 తేడాతో విజయం సాధించింది. రంగారెడ్డి-ఆదిలాబాద్ బాలుర జట్లు పోటీపడగా రంగారెడ్డి జట్టు 15-9 తేడాతో విజయాలు సాధించినట్లు పోటీల ఫిజికల్ డైరెక్టర్ నర్సింహ హ్యాండ్ బాల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరి హమీద్ హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు అన్నకిష్టప్ప, రఘువర్ధన్ రెడ్డి, భీంరెడ్డి, బెజ్జు రాములు, హరికుమార్,బల్ రాజ్, భానునాయక్, తుడుం శ్రీనివాస్, ఇద్రిస్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం, బాటసారులకు ఇబ్బంది







**రేవల్లి మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీ నిర్లక్ష్యం వల్ల దారివెంట వేళ్ళు బాటసారులు , వాహనాదరులు ఇబ్బందులు గురవుతున్నారు. గౌరీదేవిపల్లి గ్రామము నుండి మండల కేంద్రానికి వెళ్ళాటానికి గ్రామస్తులు సమీప నాగపూర్ గ్రామము నుండి వెళ్తారు, కాగా గ్రామ పంచాయతీ అధికారులు గ్రామము నుంచి సేకరించిన చెత్తను , వ్యర్తలను డంపింగ్ యార్డ్ కు తరలించ కుండా ఈ రహదారి ప్రక్కన ఒకే చోట కి ప్రతి రోజు తరలించి, కొన్ని రోజులకు ఒకసారి దానికి నిప్పు పెట్టడం చేస్తున్నారు. ఆలా నిప్పు పెట్టినప్పుడు దాని నుండి వచ్చే పొగ, దుమ్ము ఆ దారి నుంచి వెళ్లే బాటసారులకు , వాహనాదరులకు తీవ్ర ఇబ్బంది గురవుతున్నారు, ఈ విషయం పలుమార్లు గ్రామపంచాయతీ సిబ్బంది కి, మండల ఎంపీడీఓ కార్యాలయంలో చెప్పిన కూడా పట్టించుకొనే వారు లేరని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇకనైనా అధికారులు స్పందించి డంపింగ్ యార్డ్ వేరే చోటికి మార్చాలని వారు పత్రిక ముఖంగా కోరుతున్నారు.

# కాంగ్రెస్‌తోనే కుల సంఘాలకు ఆత్మగౌరవం

### - 24 కుల సంఘాలకు 107 లక్షల ప్రొసీడింగ్స్ అందజేత



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ తోనే కుల సంఘాలకు ఆత్మగౌరవం దక్కిందని మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ అన్నారు. గురువారం కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పట్టణంలోని 24 కుల సంఘాల భవనాలకు కాంపౌండ్ వాల్, సిసి రోడ్, పనులకు ప్రొసీడింగ్స్ కాపీలను అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఇచ్చిన హామీ మేరకు (ఎస్ డి ఎఫ్ ) స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద పట్టణంలోని 24 కుల సంఘాలకు వివిధ అభివృద్ధి పనుల కోసం 107 లక్షల రూపాయలను నిధులు మంజూరు చేశారని ఆయన పేర్కొన్నారు, అసంపూర్తిగా మిగిలి ఉన్న ఉర్దూఘర్ ఫంక్షన్ హాల్ కు రూ.5 లక్షలు, ఎస్సీ కమ్యూనిటీ హాల్ ఇంద్రానగర్ కు రూ.5 లక్షలు, మందుల సంఘం భవనానికి రూ. 4 లక్షలు, బుడగ జంగాల కమ్యూనిటీ భవనానికి రూ.4 లక్షలు, యాదవ సంఘానికి రూ. 5 లక్షలు, క్రిస్టియన్ కమ్యూనిటీ కాంపౌండ్ వాల్ కోసం రూ. 5 లక్షలు, ఎస్టి కమ్యూనిటీ కి 5 లక్షలు, భగీరథ కమ్యూనిటీకి రూ.5 లక్షలు, మేదర సంఘానికి రూ 5 లక్షలు, రజక సంఘానికి ఐదు లక్షలు, శాలివాహన సంఘానికి రూ 5 లక్షలు, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో శానిటేషన్ పనులకు రూ ఐదు లక్షలు, పద్మశాలి కమ్యూనిటీకి రూ. ఐదు లక్షలు, హమాలి సంఘానికి రూ.4 లక్షలు, విశ్వబ్రాహ్మణ సంఘానికి రూ.5 లక్షలు, బీసీ కమ్యూనిటీ భవనానికి రూ.5 లక్షలు, కురువ సంఘానికి రూ.5 లక్షలు, గాంధీనగర్ హమాలి భవనానికి రూ.2 లక్షలు, ముదిరాజ్ కమ్యూనిటీ భవనానికి రూ.2 లక్షలు, యాదవ కమ్యూనిటీ భవనానికి రూ.2 లక్షలు, సంజాపూర్ బస్ స్టేలర్ కు రూ.5 లక్షలు, జెపి నగర్ ఎస్టి కమ్యూనిటీ భవనానికి రూ .5 లక్షలు, భగత్ సింగ్ తండా నుంచి రామ్ నగర్ తండా వరకు రోడ్డు పనుల కోసం 10 లక్షలు, చొప్పున 107 లక్షలు నిధుల సంబంధించి ప్రొసీడింగ్ కాఫీలను ఆయా సంఘాల నాయకులకు అందజేశారు, ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.

## సీతారాంపేటలో డిజిటల్ సర్వే : పర్యవేక్షించిన భూసేకరణ స్పెషల్ కలెక్టర్ రామ్ రెడ్డి



**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** కుటుంబ డిజిటల్ గుర్తింపు కార్డు ఇంటింటి సర్వే పైలట్ ప్రాజెక్టుగా మండలపరిదిలోని సీతారాంపేట గ్రామాన్ని ఎంపిక చేశారు గురువారం భూసేకరణ స్పెషల్ కలెక్టర్ రాంరెడ్డి మొదటి రోజు కుటుంబం డిజిటల్ సర్వేలో పాల్గొన్నారు కుటుంబ డిజిటల్ సర్వే ను పారదర్శంగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్, దేవరకద్ర ఎంపీడీఓ శ్రీనివాస్ రావు, ఎంపీవో అనిల్‌కుమార్ గిర్ధవర్ శశికిరణ్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు .

## ఘనంగావాసవి మాత కళషంశోభాయాత్ర

### - బాలత్రిపుర సుందరీ దేవి అలంకరణలోఅమ్మవారు దర్శనం



**నాగర్‌కర్నూల్, మేజ ర్‌న్యూస్:** దేవి శరన్న వరాత్రి ఉత్సవాలలో భాగంగా వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ఆవరణలో నిర్వహించే 54వ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం మార్కెట్ యార్డులోని శివాలయం నుండి వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం వరకు సాంప్రదాయ రీతిలో చెక్కభజనలు కోలాటం బతుకమ్మలతో నిర్వహించిన శోభాయాత్ర అట్టహాసంగా కొనసాగింది. ఉత్సవ కమిటీ అధ్యక్షులు బిల్లకంటిహరిబాబు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి శోభాయాత్రను ప్రారంభించారు అనంతరం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో పూజా కార్యక్రమాలను నిర్వహించి అన్న ప్రసాద వితరణ నిర్వహించారు భజనలు నిర్వహిస్తూ ఆలయానికి చేరుకుంది ఆలయ ప్రధాన అర్చకులు పాండురంగ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. వాసవిమాత భక్తులకుబాల త్రిపుర సుందరీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు సాయంకాల పూజ కార్యక్రమాలు అనంతరం గాజుల అలంకరణ గాజుల అభిషేకం నిర్వహించారు అనంతరం డాక్టర్ దీక్షితులు ఆధ్వర్యంలో భక్తి గీతాల ఆలాపన ప్రవచనాలు కొనసాగాయి ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు ఆలయ కమిటీ సభ్యులు ఆర్యవైశ్య పుర ప్రముఖులు వ్యాపార వాణిజ్య సంఘాలు అశేషంగా భక్తులు పాల్గొన్నారు

## గజలక్ష్మి అలంకరణలో అమ్మవారి దర్శనం



**వెల్దండ మేజర్ న్యూస్.** బుధర్ పేట ఆంజనేయ స్వామి. దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మొదటిరోజు గజలక్ష్మి అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు వాస తిరుపతయ్య రమాదేవి. దంపతులు పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలు అమ్మవారికి ప్రత్యేక లక్ష్మీ అష్టోత్తర శతనామావళి పఠనం గావించి కుంకుమార్చన చేశారు అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పూరి అనిల్. ప్రధాన కార్యదర్శి దిక్కుమాండ్ల రాజు. కోశాధికారి పాలది సంతోష్, ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి మిర్యాల రాజయ్య. పూరి ఎర్ర వజ్రా లింగం. జూలూరు ఈశ్వరయ్య, ఆలంపల్లి కృష్ణ. జూలూరి బాలస్వామి, ఉప్పల సంతు, లక్ష్మీనారాయణ. శ్రీకాంత్ ఆర్యవైశ్య మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు అనంతరం మొదటిరోజు పూజలు నిర్వహించిన దంపతులు వాస తిరుపతయ్య రమాదేవి దంపతులను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు

## ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్:** తాటి పాముల గ్రామంలో చౌడే శ్వరిమాత యూత్ ఆధ్వర్యంలో దేవీ నవరా త్రులు నేటితో ప్రారంభమయ్యాయి. మొదటిరోజు బాలా త్రిపుర సుందర దేవిగా అమ్మవారు దర్శనమిస్తున్నారు. ప్రకాష్ శాస్త్రి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఐదవరోజు మహాలక్ష్మి హెూమం, పది రోజులు పాటు విశిష్టమైన పూజలు, ధార్మిక కార్యక్రమాలు జరుగుతాయని పూజారి ప్రకాష్ శాస్త్రి తెలిపారు. అమ్మవారి యొక్క అనుగ్రహం గ్రామ ప్రజలందరీపై ఉండాలని చౌడేశ్వరి యూత్ ఆధ్వర్యంలో భక్తులు కోరుకున్నారు.

# పాము కాటుకు ప్రత్యేకమైన చికిత్స

### - జిల్లా జనరల్ ఆసుపత్రిలో 24 గంటల సదుపాయం - నాటు వైద్యం నమ్మకంతో ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పాము కాటుకు గురైన వారికి ప్రత్యేకమైన చికిత్స అందించి ప్రాణాపాయం నుండి కాపాడుతున్నామని జిల్లా వైద్య అధికారి అన్నారు. గురువారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెల 30వ తేదీన గోపాల్పేట్ మండలం ఏదుల గ్రామానికి చెందిన బాలమ్మ భర్త చంద్రయ్య వయసు 65 సంవత్సరాలు వృద్ధురాలు విషపూరితమైన నాగుపాము కాటుకు గురి అయిందని తెలిపారు. పాము కాటుకు గురి అయిన బాధితులు స్నేక్ సొసైటీ అధ్యక్షులు కృష్ణ సాగర్ కు తెలుపగా అతని సలహా మేరకు బాధితులను వనపర్తి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి సరైన సమయంలో తీసుకురావడం జరిగిందని చెప్పారు. వారికి దాదాపు నాలుగు రోజులపాటు ప్రత్యేకమైన చికిత్సను అందించి ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడామని తెలిపారు. పాముకాటు కు గురై చికిత్స ద్వారా కోలుకున్న వృద్ధురాలిని గురువారం వారి స్వగ్రామానికి పంపించినట్లు తెలిపారు. అనంతరం స్నేక్స్ సొసైటీ చైర్మన్ కృష్ణ సాగర్ మాట్లాడుతూ తెలంగాణలో 27 రకాల జాతుల పాములు ఉన్నాయని వాటిలో కేవలం మూడు రకాల పాములు మాత్రమే విషపూరితమైనవని తెలిపారు. పాము కాటుకు గురి అయిన వారు ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా దగ్గరలోనే వైద్యశాలను సంప్రదించి చికిత్స చేయించుకోవాలని సూచించారు. పాముకాటుకు గురి అయిన వారు ఆలస్యం చేయకుండా దగ్గరలోని ఆసుపత్రికి చేరి చికిత్స తీసుకుంటే చాలావరకు ప్రాణాపాయం నుంచి తప్పించవచ్చని అన్నారు. గ్రామాలలో అవగాహనరహితం వల్ల నాటు వైద్యం కొరకు పరుగులు తీస్తున్నారని అలా చేసి ప్రాణాలపైకి తెచ్చుకోవద్దని వారు సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ ఎం ఐ మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పాముకాటుకు ప్రత్యేకమైన చికిత్స అందిస్తున్నామని పాముకాటు గురైన వారికి ప్రభావమంతమైన ఔషధాలతోపాటు అనుభవం ఉన్న వైద్యులు ఉన్నారని చెప్పారు. పాము కాటుకు గురైన వారికి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటల చికిత్స సదుపాయం ఉందని ఆలస్యం చేయకుండా చికిత్స చేయించుకుంటే ప్రాణాలను కాపాడవచ్చని చెప్పారు. సాధారణంగా ప్రతినెల దాదాపు 20 నుండి 25 మంది పాముకాటుకు గురి అయిన వారు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్టు వారు తెలిపారు.

## అంగరంగ వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు ఆధ్వర్యంలో గురువారం అంగరంగ వైభవంగా దేవి శరన్న వరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవాలలో భాగంగా మొదటిరోజు అమ్మవారు గజలక్ష్మి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు, ఉదయం అమ్మవారి సుప్రభాతం తో ప్రారంభమై అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు, అమ్మవారికి జూలూరి రమేష్ బాబు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు, గోమాత సేవలు, కలశ స్థాపన, అఖండ దీపారాధన, దంపతులచే సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు, అనంతరం దేవతలందరికీ నైవేద్య సమర్పణ,మహా మంగళహారతి ఇవ్వడం జరిగింది, జూలూరి రమేష్ బాబు ఆధ్వర్యంలో భక్తులకు భోజన ప్రసాదం ఏర్పాటు చేశారు, అదేవిధంగా సాయంత్రం స్త్రీలచే పారాయణం, దాండియా, కోలాటములు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు గంప శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నారాయణరాజు, దాచేపల్లి నితిన్ కుమార్, కోశాధికారులు పానుగంటి నవీన్, సంబు తరుణ్, వాస మనీష్, ఉత్సవ కమిటీ ముఖ్య సలహాదారులు దాచేపల్లి శ్రీనివాసులు, సంబు ముత్యాలు, వాస శేఖర్, గంధం కిరణ్ ప్రసాద్, గందె రవి, కల్వ రమేష్, గుబ్బ వెంకటేష్, కంది ప్రవీణ్, గార్లపాటి శ్రీనివాసులు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, శివ జగదీశ్వర్, ఆర్యవైశ్య సంఘం, అనుబంధ సంస్థల సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఇంటింటి సర్వే చేస్తున్న అధికారులు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు పథకంలో భాగంగా అర్హులైన వారికి గుర్తించేందుకు మున్సిపల్ అధికారులు ఇంటింటి సర్వే చేపట్టారు. వివరాల్లోకి వెళితే రాష్ట్రంలో త్వరలో రేషన్ కార్డులను మరియు ఆరోగ్యశ్రీ కార్డులను వేరువేరుగా ఇస్తున్న సందర్భంగా కుటుంబాన్ని తీసుకోవాల్సి వచ్చినప్పుడు ఫ్యామిలీ డిజిటల్ కార్డు అవసరమవుతుందని ఆ ఫ్యామిలీ డిజిటల్ కార్డును ఎవరికి మంజూరు చేస్తే బాగుంటుందని అధికారుల సూచన మేరకు కొన్ని ప్రాంతాలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు దీనిలో భాగంగా ఐజ మునిసిపాలిటీ పరిధిలో ఉన్న మూడో వార్డును పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి గురువారం రోజున ఇంటింటి సర్వే ని మున్సిపల్ అధికారులు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్క ఇంటిని సందర్శించి ఫ్యామిలీలో ఎంతమంది ఉంటున్నారు అనే విషయాన్ని డిజిటల్ గా నిక్షిప్తం చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని ఎవరు దిగులు పడాల్సిన అవసరం లేదని ప్రతి ఇంటికి వచ్చి మేమే మీ డీటెయిల్స్ ని తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐజ తాసిల్దార్ లక్ష్మి మున్సిపల్ అధికారులతో పాటు కౌన్సిలర్ దేవరాజు దేవేందర్ వీరేష్ నాగరాజ్ మరియు మునిసిపల్ అధికారులు ఉన్నారు.

## వనపర్తి జిల్లా చిట్యాల గ్రామంలో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు



**వనపర్తి రూరల్, మేజర్ న్యూస్ :** చిట్యాల గ్రామంలో దసరా ఉత్సవాల్లో భాగంగా దేవి నవరాత్రులలో మొదటిరోజు బాల త్రిపుర సుందరి దేవి అలంకరణలో అమ్మవారు దర్శనం ఇచ్చారు పూజా కార్యక్రమంలో చిన్నారులు యువకులు అమ్మవారి మాల ధరించి పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు వివిధ గ్రామాల భక్తులు అమ్మవారిని దర్శనం చేసుకోవడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. పూజల అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఇట్టి కార్యక్రమం జరిపించడానికి గత 20 రోజుల నుంచి దుర్గామాత కమిటీ సభ్యులు ఏర్పాటు చేసినట్లు దుర్గామాతను. ఏర్పాటు చేయడానికి 20 లక్షల ఖర్చవుతుందని కమిటీ సభ్యులు తెలియజేశారు.వనపర్తి జిల్లాలోనే పెద్ద ఎత్తున దేవి నవరాత్రులు జరుపుకుంటామని పేర్కొన్నారు . ఇందులో పాల్గొన్న గ్రామ ప్రజలకు చందాదారులకు చిట్యాల కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## అలుగు పునర్నిర్మాణం చేయాలని కలెక్టర్‌ను కలిసిన కోటకొండ గ్రామ ప్రజలు



**నారాయణపేట మేజర్ న్యూస్ :** కోటకొండ గ్రామంలోని మల్లెల వాని చెరువు అలుగు గత నెలలో కురిసిన భారీ వర్షాలతో చెరువు పూర్తిగా నిండడంతో. అలుగు పారడంతోపాటు పాక్షికంగా దెబ్బ తినడం జరిగింది. దీంతో కోటకొండ గ్రామ రైతులు రెవెన్యూ ఇరిగేషన్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో రెవెన్యూ అధికారులు ఇరిగేషన్ అధికారులు వచ్చి అలుగు దగ్గర వాటర్ పోవడానికి జెసిపితో అలుగు గోడను తీశారు. ఇప్పుడు వర్షాలు పూర్తిగా ఆగిపోయాయి కాబట్టి అలుగు పునర్నిర్మాణం చెయ్యాలని గురువారం రోజు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి నరసింహ ఆధ్వర్యంలో గ్రామ రైతులు ఆ ఎస్సీ కాలనీ ప్రజలు అందరూ కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ను కలిసి మల్లెల చెరువు అలుగు పునర్నిర్మాణం పూర్తిగా చేసి భవిష్యత్తులో ఎలాంటి వర్షాలకు ప్రమాదం లేకుండా పునర్ నిర్మించాలని కలెక్టర్ ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుండెగారి లక్ష్మప్ప తీగలి రఘు. బాయికాడి రాజు ఎదురింటి నరసింహ. జెట్టి అంజి జెట్టి శ్రీను జట్టి నరసింహులు జెట్టి రాజు బల్ల చంద్రప్ప బల్లరాజు. బాయికాడి రాజు బల్ల రాజు ఎదురింటి రాములు. రైతులు గ్రామయుకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని అభినందించిన కలెక్టర్



**నారాయణ పేటటౌన్ మేజర్ న్యూస్:** రెడ్ 3కే రన్‌లో రాష్ట్రస్థాయి ప్రథమ బహు మతి సాధించిన జిల్లాకు చెందిన కిరణ్ కుమార్‌ను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నా యక్ అభినందించారు. గురువారం జిల్లా సంక్షేమ అధికారి ఖలీల్ రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి సాధించిన కిరణ్ కుమార్ ను తీసుకువెళ్ళి జిల్లా కలెక్టర్‌ను ఆమె చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఖలీల్ ఇటీవల హైదరాబాదులో నిర్వహించిన రెడ్ త్రీకేరన్‌లో జిల్లాలోని గూడూరు గ్రామానికి చెందిన కిరణ్ కుమార్ రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి సాధించి నట్లు కలెక్టర్‌కు తెలపగా రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతిని నారాయణపేట జిల్లాకు తీసుకువచ్చిన కిరణ్‌కుమార్‌ను జిల్లా కలెక్టర్ ప్రత్యేకం గా అభినందించి, శాలువా మోమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి ఖలీల్, వెల్ఫేర్ అధికారి మసూద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



**రేవల్లి మేజర్ న్యూస్ :** విజయదశమి సందర్భంగా నిర్వహించే దేవీ నవరాత్రి ఉత్సవాలు మండల కేంద్రంతో పాటు నాగపూర్, చెన్నారం, తలుపునూరు గ్రామాలలో మొదలయ్యాయి. నాగపూర్ గ్రామంలో దుర్గ మాత యూత్ ఆధ్వర్యంలో ఆంజనేయ ఆలయం దగ్గర ప్రత్యేక మండపం వేసి మంచి అలంకరణ తో దేవీ నవరాత్రి ఉత్సవాలను యూత్ సభ్యులు ఘనంగా ప్రారంభించారు. వారంతా భక్తిశ్రద్ధలతో దుర్గామాత దేవి విగ్రహాన్ని ఊరేగింపుగా వచ్చి ఆలయం దగ్గర అందంగా విద్యుత్ దీపాలతో అలంకరించిన మండపంలో ప్రతిష్టించారు.దుర్గ మాత ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ప్రార్థిస్తూ పూజలు నిర్వహించినట్టు నిర్వాహకులు నాగం మనోహర్ రెడ్డి తెలిపారు.తలుపునూరు గ్రామంలో వీర శివాజీ యూత్ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర ఆలయం దగ్గర దేవీ నవరాత్రి ఉత్సవాలను యువకులు ఘనంగా ప్రారంభించారు.

## ఎం.బీ.బీస్ సీట్లు సాధించిన అజ్జకోల్ విద్యార్థులు



**మదనాపురం మేజర్‌న్యూస్:** మదనాపురం మండలంలోని అజ్జకొల్లు గ్రామంలో పలువురు విద్యార్థులు %వీదీదీూ% సీట్లు సాధించారు. విద్యార్థులను వారి తల్లిదండ్రులను గ్రామ పెద్దలు గ్రామ పంచాయతీ కార్యాలయంలో శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు భవిష్యత్ లో మరింత ఎత్తుకు ఎదిగి వారి తల్లి తండ్రులకు మరియు గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని కొనియాడారు %వీదీదీూ% సీట్లు సాధించిన విద్యార్థులు నిఖిల్, ప్రీతి, నిహారిక, నిఖితలను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ బ్రహ్మమ్మ సత్యం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ తిరుపతి రెడ్డి, కురువ నరసింహులు, రాములు గౌడ్, రాజిరెడ్డి, %ణూ%. నారాయణ ,పర్శరామ్ రెడ్డి, మరియు బ్రహ్మయ్య చారి, కృష్ణయ్య, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల బాల బాలికలు రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైనట్లు పిడి సురేందర్ రెడ్డి తెలిపారు సెప్టెంబర్ 27వ తేదీ న గద్వాల జిల్లాలో నిర్వహించిన ఉమ్మడి జిల్లాల బాలబాలికల టోర్నమెంట్ కం సెలక్షన్ లో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు తెలిపారు అక్టోబర్ 5వ తేదీ నుండి 7 తేదీ వరకు మెదక్ జిల్లా సిద్ధిపేటలో నిర్వహించు రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించబడునట్లు వివరించారు తొమ్మిదో తరగతికి చెందిన ప్రశాంత్ మహేష్ అదేవిధంగా మీనాక్షి ప్రణవి శిరీష ఎంపికైనట్లు తెలిపారు ఎంపికైన విద్యార్థిని విద్యార్థులను హెచ్‌ఎం రమాకాంత్ ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు

# మలుపులు యమలోకానికి పిలుపులు

- 2 ఎస్ ఆకారపు, 9సి ఆకారపు మూల మలుపులు - అదుపు తప్పితే ప్రాణాలు గల్లంతే
- వేగ నిరోధకాల, హెచ్చరిక, సూచిక బోర్డులు పత్తా లేవు - గుంతలమయంగా రహదారి
- అర్‌అండ్‌బి, పంచాయతీ రాజ్ శాఖల నిర్లక్ష్యానికి నిదర్శనం కృష్ణా మండలం



**కృష్ణ మేజర్‌న్యూస్:** రహదారులమూల మలుపుల వద్ద ఆదమరిస్తే యమలోకానికి పిలుపులు అన్నట్లు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. మూలమలుపులో ముందస్తు వేగనిరోధకాల, హెచ్చరిక, సూచిక బోర్డు లేకపోవడంతో వాహనదారులు బెంబెలెత్తిపోతున్నారు. అయినా అధికారులు, పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ చోద్యం చూస్తున్నారని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నారాయణ పేట జిల్లా మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలంలోని జాతీయ రహదారి 150 (యాద్గిరి కర్ణాటక) రహదారి ఆర్ అండ్ బి రోడ్డు నుంచి చేగుంట, అయినాపూర్ మారుమూల గ్రామాలకు వెళ్లే రహదారిలో దాదాపు 7 కిలోమీటర్ల దారి పొడవునా ఈ గ్రామాలకు వెళ్లే రహదారిలో 11 మూలమలుపులు ఉన్నాయి. అందులో అత్యంత ప్రమాదకరమైన ఎస్ ఆకారపు మూలమలుపులు 2 ఉండగా సి ఆకారపు మలుపులు 9 ఉన్నాయి. ఈ రోడ్డు ద్వారా అధిక సంఖ్యలో వాహనాలు వెళుతుంటాయి. చేగుంట గ్రామ సమీపంలో నే రహదారి పక్కనే అత్యంత ప్రమాదం పొంచి ఉన్న లోతైన లోయ ఉండడంతో వేగంగా వచ్చే వాహనాలు అదుపు తప్పి లోయలోపడే ప్రమాదం ఉంది. ఎస్ ఆకారంలో ప్రమాద భరితంగా మలుపులు ఉన్నాయని గ్రామస్తులు, వాహనదారులు, ప్రయాణికులు వాపోతున్నారు. మారుమూల ప్రాంతం కావడంతో ఏ అధికారులు కన్నేతి చూసే వారే లేరని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళలో అయితే ఏ చోట ఏ మలుపు ఉందో తెలియక ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని ప్రయాణికులు ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. కొత్తవారు ఆ రోడ్డుపై వెళ్లాలంటే భయభ్రాంతులకు గురవుతూ ప్రాణాలను అరచేతులో పెట్టుకొని వాహనాలను నడపాల్సిన పరిస్థితి ఉందన్నారు. అధికారుల నిర్లక్ష్య వైఖరి రహదారి ప్రమాదాల మూలమలుపుల చోట్ల కనీసం వేగనిరోధకాల హెచ్చరిక, సూచిక బోర్డులు లేక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎస్ ఆకారపు మలుపుల దగ్గర ప్రమాదాల నివారణకు సూచిక బోర్డు లతో పాటు వేగనిరోధకాలు ఏర్పాటు చేయకపోవడంతో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అంతేకాకుండా చేగుంట, అయినపూర్ రహదారి గుంతలమాయం కావడంతో సంబంధిత అధికారులు రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. దాదాపు కృష్ణ మండలంలోని మురహరి దొడ్డి, ముడుమాల్, కుసుమూర్తి, తంగిడి, హిందూపూర్, కున్సి, ఖాన్ దోడ్డి గ్రామాలకు వెళ్లే రహదారిలో రోడ్డుకి ఇరువైపులా ముళ్ళ కంప చెట్లు ఏపుగా పెరిగి ఎదురుగా వచ్చే వాహనాలు సరిగ్గా కనిపించక వరుసగా ప్రమాదాలు జరిగి ప్రయాణికులు, అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని రహదారికి ఇరువైపులా ముళ్ళ పొదాలను తొలగించాలని ప్రయాణికులు వేడుకొంటున్నారు. ప్రధాన మూలమలుపులు ఉన్న ఏ చోట ప్రమాదకర సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు ప్రమాదాలకు గురవుతున్నారు. కాబట్టి అర్ అండ్ బి ,పంచాయతీ రాజ్ శాఖల అధికారులు ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం ఆడకుండా అధికారులు స్పందించి వేగనిరోధకాల హెచ్చరిక, సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలని ఆయా పరిసర గ్రామాల ప్రజలు వేడుకొంటున్నారు.

## స్వర్ణ కవచ సుందరి దేవి అవతారంలో దుర్గామాత



**అమరచింత, మేజర్ న్యూస్:** దసరా పండుగ సందర్భంగా నిర్వహించే శరన్నవ రాత్రుల ఉత్సవాల సందర్భంగా గురువారం అమరచింత మున్సిపాలిటీలో వెలసిన దుర్గా మాత మండపాలలో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలను నిర్వహించారు. అమరచింత పట్టణంలోని విగ్నేశ్వర భవానీ నగర్, శివాజీ నగర్, జగన్ వాడ, శ్రీ కాళికాదేవి ఆలయం, శివ చౌడేశ్వరి ఆలయంలో దుర్గామాతకు వివిధ రూపాలలో అలంకరించి మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో దేవికి పూజలను నిర్వహించారు. విగ్నేశ్వర భవాని నగర్ లో నిర్వాహకులు నెలకొల్పిన దుర్గామాత కు స్వర్ణ కవచ సుందరీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చేటట్లు అలంకరించారు. అదేవిధంగా జగన్ వాడ, శివాజీ నగర్ లో ప్రతిష్టించిన దుర్గా మాత మండపంలో శరన్నవ రాత్రుల ఉత్సవాల సందర్భంగా మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దుర్గామాతకు పూజలను నిర్వహించారు. విగ్నేశ్వర భవాని నగర్ యూత్ నాయకులు నెలకొల్పిన దుర్గామాత మండపంలో మొదటి రోజున సాక రమేష్ దంపతులు పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు మహాలక్ష్మి, పద్మమ్మ, సుధా, యశోద, నాగవేణి, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి డయాబెటిస్ స్క్రీనింగ్ : 30 సం.లు దాటిన ప్రతి ఒక్కరికి డయాబెటిస్ రక్త పరీక్షలు



**వనపర్తి రూరల్, మేజర్ న్యూస్ :** కడుకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న అప్పాయి పల్లి, కిర్య తాండ, చిట్యాల పడమటి తండాలలో ఇంటింటి డయాబెటిస్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు. 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి డయాబెటిస్ రక్త పరీక్ష చేయడం జరిగిందని. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ రామచంద్రరావు జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం అధికారి, కడుకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాకేష్ రెడ్డి పర్యవేక్షించి పరిశీలించడం జరిగిందని. ప్రజలందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకుని ప్రతి ఒక్కరూ డయాబెటిస్ పరీక్ష చేయించుకోవాలని ప్రోగ్రాం అధికారి డాక్టర్ రామచంద్ర రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహేశ్వర చారి, శ్రీనివాస్ కొండ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు, చంద్రకళావతి, జయప్రద సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## ఇస్మాయిల్‌లో సన్మానించిన కాంగ్రెస్ నాయకులు : బిఎస్ఎన్ఎల్‌కు పూర్వ వైభవం తీసుకురావాలి



**అలంపూర్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలోని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర టెలికం అడ్వైజర్ బోర్డు మెంబర్‌గా అలంపూర్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఇస్మాయిల్ ఎంపిక చేయడం పట్ల గురువారం రోజు అలంపూర్ మండలం కాంగ్రెస్ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గతంలో బిఎస్ఎన్ఎల్ ప్రజలకు చాలా ఉపయోగం ఉండదని అదే విధంగా ఇప్పుడు అదే స్థాయిలో బిఎస్ఎన్ఎల్ పనిచేసే విధంగా కృషి చేయాలని రాష్ట్ర టెలికాం అడ్వైజర్ బోర్డు మెంబర్ ఇస్మాయిల్ కు విన్నవించారు. ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే బిఎస్ఎన్ఎల్ అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఆలంపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చతిస్గడ్ ఏఐసీసీ రాష్ట్ర కార్యదర్శి సంపత్ కుమార్ కృషితో బిఎస్ఎన్ఎల్ బోర్డు మెంబర్ గా ఎంపిక కావడం చాలా సంతోషకరమని మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోకారి,రఫీ శేఖర్ రెడ్డి, నరసింహ నాయుడు , శ్రీపతి నాయుడు, అశోక్, రమేష్ నాయుడు, షఫీ, హరి, మల్లికార్జున, లాలు, నరసింహ మరియు తదితరులు ఉన్నారు.

## సాందీప పాఠశాలలో బతుకమ్మ సంబరాలు




**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** చిన్నచింతకుంట మండల కేంద్రంలోని సాందీప పాఠశాలలో గురువారం నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కాంతయ్య పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణయ్య లు మాట్లాడుతూ విద్యతో పాటు విద్యార్థులకు మన సాంస్కృతి, సాంప్రదాయాలు కూడా తెలియజేయాలని ఉద్దేశంతో తమ పాఠశాల ఆవరణంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులు చిన్నతనం నుండే ప్రతి ఒక్క విషయాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. చిన్నతనం నుండే అన్ని నేర్చుకుంటే వారు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోగలుగుతారని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆధ్వర్యంలో బతుకమ్మలను తయారు చేయగా బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం సుధాకర్, నవీన్,వెంకటేష్, రాగిణి, రేవతి,కవిత, శ్రీలత, ఫాతిమా సౌమ్య,రమ్య మేఘన, తో పాటు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని మిలినియం హై స్కూల్ లో గురువారం విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రేణుధర్ మాట్లాడుతూ చిన్ననాటి నుండే విద్యార్థులు భారతీయ సాంస్కృతిక సాంప్రదాయాల పట్లా ఆసక్తి పెంచుకోవాలన్నారు, భవిష్యత్ తరాలకు మన సాంప్రదాయాలను అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఉన్నారు.

**కోయిల్‌కొండ మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న పారుపల్లి గ్రామపంచాయతీలో




ఉన్న శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ లో బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మను వివిధ రకాల పూలతో అలంకరణ చేసి , బతుకమ్మ పాటలతో విద్యార్థులు నృత్యాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ చైర్మన్ నరేందర్ జీ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుహార, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ముస్లిం బాయి బాయి

### - దుర్గామాత విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి

### ముందుకు వచ్చిన ముస్లిం యువకుడు



**మదనాపురం మేజర్‌న్యూస్:** కులమతాలు వేరైనా మనుషులంతా ఒక్కటేనని నిరూపించాడు ముస్లిం యువకుడు గురువారం నుండి ప్రారంభమైన దేవి శరన్నవరాత్రులు ఉత్సవాల భాగంగా మదనాపురం మండలం కొన్నూరు గ్రామంలో అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు చేసి నవరాత్రుల ఉత్సవాలను ఘనంగా జరుపుకునేందుకు గ్రామంలో ఆంజనేయ స్వామి గుడి దగ్గర జరుపుకునేందుకు గ్రామ పెద్దలు, మహిళలు, యువత ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన సామాజిక సేవా కార్యకర్త ముస్లిం మతానికి చెందిన గూడూషా అమ్మవారి విగ్రహాన్ని తాను ఏర్పాటు చేస్తాననిముందుకు వచ్చారు. ఆంజనేయ స్వామి గుడి దగ్గర ఏర్పాటు చేసే అమ్మవారి విగ్రహాన్ని కి 16.000 రూపాయలు అందించాడు.ఈ సందర్భంగా గ్రామస్తులు గూడూషా ను అభినందించారు. నేటి సమాజంలో కులాల మధ్య చిచ్చురేగి నీ కులం నా కులం అంటూ వర్గాలుగా ఏర్పడే ప్రస్తుత సమాజంలో ముస్లిం మతానికి చెందిన వ్యక్తి హిందూ సంప్రదాయాలను, భక్తులను గౌరవించి దుర్గామాత విగ్రహం ఏర్పాటుకు ముందుకు రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# రైతుల్ని ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవు

### - ఉపాధ్యాయుల నియామక పత్రాలను అందించేందుకు చర్యలు చేపట్టాలి

### - సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి - నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ మేజర్ న్యూస్ :** వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులుతో మాట్లాడుతూ%ా% జిల్లాలో వరి కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్న, సహకార శాఖ ద్వారా, ఐకెపి, మెప్మా, సెంటర్ నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకుని కేంద్రాలను నిర్వహించాలని, సన్న రకం వరి ధాన్యం కు దొడ్డు రకం వరి ధాన్యం కు విడివిడిగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతులకు అవగాహన కలిగించాలని, సూచించారు. జిల్లాలోని వ్యవసాయ శాఖ మార్కెటింగ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లాలో ఎన్ని వరి కొనుగోలు కేంద్రాలు ఉన్నాయి ఎక్కడ ఉన్నాయి సన్నరకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు దొడ్డు రకం వరి కొనుగోలు కేంద్రాలు లాంటి అంశాలను నిరంతరం అవగాహన కలిగి ఉండాలని సూచించారు, రైతులకు ఇబ్బంది కలుగ కుండా గన్ని బ్యాగులు, సుతిలి వంటివి అందుబాటులో ఉంచాలని అన్నారు. మార్కెటింగ్ అధికారులు వరి కొనుగోలు కేంద్రాలకు అందిస్తున్న టార్పాలిన్లు, మాయిచ్చర్ మిషన్స్, వేయింగ్ మిషన్స్, గన్ని బ్యాగులు లాంటి అంశాలపై అధికారులను ప్రణాళిక బద్ధంగా ఉండాలని ఆదేశించారు. రైతుల వద్ద కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని మిల్లర్లకు చేర్చే వరకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అన్నారు. కొనుగోలు చేసిన వరి ధాన్యం సకాలంలో మిల్లులకు చేరేలా రవాణా సౌకర్యం ను ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. తాళ్లు తరుగు పేరుతో రైతులని ఇబ్బందులు గురి చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, వరి కొనుగోలు కేంద్రాల పకడ్బందీ నిర్వహణకై ఎంఈఓ ఎస్సై తాసిల్దార్ ల తో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు. చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మెరిట్ ఆధారంగా అర్హత సాధించి, ఎంపికైన ఏ ఉపాధ్యాయుడికి ఉద్యోగాల్లో నష్టం వాటిల్లకుండా, ప్రతి అభ్యర్థి ధ్రువపత్రాల పరిశీలన కార్యక్రమాన్ని పూర్తి చేసేందుకు, మరిన్ని టీములను పెంచి, మండల విద్యాధికారులు, ఉపాధ్యాయుల సహకారాలను తీసుకొని, ధ్రువపత్రాల పరిశీలన కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని విద్యాశాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఉపాధ్యాయ అర్హత పరీక్షల్లో ఎంపికైన ఉపాధ్యాయుల జాబితా ఆధారంగా 1:3 నిష్పత్తి ప్రాతిపదికన అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను 100% పూర్తిచేసి ఈనెల 9వ తేదీన హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఎంపికైన ఉపాధ్యాయులను తీసుకువెళ్లేందుకు తగిన ఏర్పాట్లను సిద్ధం చేయాలని డీఈఓ గోవిందరాజులు కలెక్టర్ ఆదేశించారు.అదేవిధంగా రానున్న రెండు రోజుల్లో రోజువారీగా వెరిఫికేషన్ ప్రక్రియకు టీమ్లను పెంచి, ఎంపికైన జాబితా ఆధారంగా త్వరగా వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## పోలీసుల దాడికి నిరసనగా విధులు బహిష్కరించిన న్యాయవాదులు



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** జిల్లా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో గురువారం నారాయణపెట్ జిల్లా కోర్టు లో న్యాయవాదులు అంతా కలిసి విధుల బహిష్కరణ కార్యక్రమం చేపట్టారు. సిటీ సివిల్ కోర్టు న్యాయవాది అబ్దుల్ హాలీం పై మాదన్నపేట పోలీసులు విచక్షణ రహితంగా దాడి చేసినందుకు నిరసన కార్యక్రమాన్ని తెలిపారు. విధి నిర్వహణలో భాగంగా మాదన్నపేట పోలీస్ స్టేషన్ కు వెళ్లినటువంటి మహమ్మద్ అబ్దుల్ కలీం న్యాయవాదిపై పోలీసులు దూషించి, రోడ్డుపై కొట్టుకుంటూ తీసుకువెళ్లారు విచక్షణ కొట్టడం వల్ల అతను స్పృహ తప్పి పడిపోయాడు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షుడు దామోదర్ గౌడ్ మాట్లాడుతూ ఎలాంటి జాడలు పునరావృతం అవుతున్నాయని అలా కాకుండా ఉండాలంటే న్యాయవాదులు అంత ఏకతాటిపై ఉండాలని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్, నందు నమాజీ, చెన్నా రెడ్డి , భీమ్ రెడ్డి, నారాయణ, అదేం శ్రీనివాసులు, ఫయాజ్ అహ్మద్ మహ్మద్ మజర్ అహ్మద్, ప్రవీణ్ నమాజీ జాదవ రావు పటేల్ సెల్ : అస్ఫియా ఖానుమ్, సురేంద్ర చారి, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.




**పాలమూరు మేజర్ న్యూస్ :** మహబూబ్నగర్ జిల్లా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో గురువారం జిల్లా కోర్టు ఎదురుగా న్యాయవాదులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ సిటీ సివిల్ కోర్టు న్యాయవాది అబ్దుల్ హాలీం పై మాదన్నపేట పోలీసులు విచక్షణ రహితంగా దాడి దుర్మార్గమన్నారు. విధి నిర్వహణలో భాగంగా మాదన్నపేట పోలీస్ స్టేషన్కు వెళ్లినటువంటి మహమ్మద్ అబ్దుల్ కలీం న్యాయవాదిపై పోలీసులు దూషించి, రోడ్డుపై కొట్టుకుంటూ అత్యంత బాధాకరమన్నారు.ఇలాంటి దాడులు పురావృతం కాకుండా ఉండాలంటే న్యాయవాదులు ఏకతాటిపైకి రావాలన్నారు. న్యాయవాదుల పోరాట కార్యక్రమాలకు బార్ కౌన్సిల్ సభ్యులు సహక రించక పోవడం సరికాదన్నారు. న్యాయవాదుల సమస్యలు పరిష్కరించుకోవాలంటే ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. దసరా పండుగ తర్వాత న్యానవాదుల సమస్యలపై నిరవధిక పోరాట కార్యక్రమాలు ఉంటాయని ఆయన తెలియజేశారు. న్యాయవాదుల సమస్యల విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లే విధంగా ప్రయత్నం కొనసాగిస్తామన్నారు. శుక్రవారం కూడా విధులు బహిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రామ్నాథ్ గౌడ్ న్యాయవాదుల సంఘం కార్యవర్గ సభ్యులు,సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.




**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కోర్టును గురువారం విధులను బహిష్కరించడం జరిగిందని బుధవారం మాదనపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహమ్మద్ కలీం అనే న్యాయవాదిపై పోలీసులు చేసిన దాడికి నిరసనగా అన్ని కోర్టు విధులను బహిష్కరించడం తోపాటు నిరసన కార్యక్రమాలు చేయడం జరిగిందని దాంట్లో భాగంగానే ఇలాంటి అరాచకాలు రోజురోజుకు మితిమీరుతున్న తరుణంలో న్యాయవాద మిత్రులందరూ కూడా ఏకతాటిపైకి వచ్చి తమ పోరాటాన్ని కొనసాగించాలని న్యాయవాదుల రక్షణ చట్టాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంబడే తీసుకురావాలని భవిష్యత్తులో న్యాయవాదిపై ఎలాంటి భౌతిక దాడికి పాల్పడిన వెన్నులో వణుకు పట్టే విధంగా చట్టాన్ని రూపొందించాలని న్యాయవాదులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు మోహన్ కుమార్ యాదవ్ ఉపాధ్యక్షులు దేగల కృష్ణయ్య కార్యదర్శి నెమలి కంటి బాలనాగయ్య సీనియర్ న్యాయవాదులు వనగంటి నాగేశ్వర్ పురుషోత్తం వెంకటేశ్వర రెడ్డి దినేష్ రెడ్డి గాదం ఉత్తరయ్య జూనియర్ న్యాయవాదులు మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతు బాధితులకు ఆర్థిక సహాయం, డబల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించాలి

### - జిల్లా కార్యదర్శి కొండన్న డిమాండ్



**మరికల్ మేజర్ న్యూస్:** ఇటీవల కురిసిన అధిక వర్షాలతో నష్టపోయిన రైతు బాధితులందరికీ నష్టపరిహారం ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నారాయణ పేట జిల్లా కార్యదర్శి కొండన్న డిమాండ్ చేశారు. గురువారం రోజు మరికల్ మండల తహసిల్దార్ జమీర్ అలీకి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కొండన్న మాట్లాడుతూ అకాలంలో కురిసిన అధిక వర్షాలతో పేదల ఇండ్లు,గుడిసెలు రేకుల షెడ్లు నేల మట్టమయి, కూలి నాలి చేసుకునే నిరుపేదలు నిలువ నీడ లేకుండా అయ్యారని, రైతులు వేసుకున్న పంట పొలాలు పూర్తిగా నీట మునిగిపోయాయని, రెక్కల కష్టం తప్ప జీవనాధారం లేని పేదలు వర్ష ప్రభావ దినాలలో కూలినాలీ ఉపాధి దొరకని పరిస్థితి కూడా ఉండిందని, ప్రభుత్వం వెంటనే రైతు బాధితులకు నష్టపరిహారం, రైతులకు ఇవ్వడంతో పాటు ఇండ్లు పడి పోయిన బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రాము, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్, సిపిఐ మండల నాయకులు మాసయ్య, జమలయ్య, కొండప్ప తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండలం దంతనూర్ గ్రామంలో హెూటల్ ఎల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందడం తో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆదే శానుసారంగా కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన గ్రామ కాంగ్రెస్ నాయకులు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గజ్జెల నాగన్న, గ్రామ అధ్యక్షులు ఉప్పరి వెంకటన్న, గుగ్గిళ రాములు, కిరణ్, సుక్క దామోదర్, ఉప్పరి కురుమన్న, మహేశ్వర్ రెడ్డి, ఉప్పరి నారాయణ, దారమోని కురుమన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఐటీ అండ్ కమ్యూనికేషన్ నూతన ఎస్సైగా ఎం. పవన్ కుమార్



**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్ నారాయణపేట విభాగానికి నూతన ఎస్సైగా ఎం. పవన్ కుమార్ గురువారం రోజు ఉదయం బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఇంతకుముందు కమ్యూనికేషన్ విభాగంలో పనిచేస్తున్న ఎస్ఐ నవీన్ కుమార్ హైదరాబాద్ సైబర్ సెక్యూరిటీ విభాగానికి బదిలీ అయ్యారు. నూతన ఎస్ఐ ఎం.పవన్ కుమార్ గురువారం రోజు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఎస్పీ కార్యాలయంలో పూల బొకే అందించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. నూతన ఎస్ఐ కి ఎస్పి శుభాకాంక్షలు తెలిపారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వంజనూరు గ్రామానికి చెందిన కావలి వెంకటమ్మ (52) అనే మహిళ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు మృతి చెందిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధీర మల్లు యాదవ్ ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శీలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవ దృక్పథంతో రూపాయలను పంపించాగా నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో సత్యం రాజేశ్వర్ రెడ్డి చిన్న నరసింహ రాములు నరేందర్ గోవర్ధన్ రెడ్డి చిన్నయ్య, రాజు, స్వామి హర్షవర్ధన్ గౌడ్ శ్రీనివాసులు చంద్రయ్య సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ తదితరులున్నారు

# ఎస్ఐని సన్మానించిన మహేష్ గౌడ్



**అలంపూర్ మేజర్ న్యూస్:** అలంపూర్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన వెంకటస్వామి ని గురువారం రోజు అలంపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహేష్ గౌడ్ పోలీస్ స్టేషన్లో ఘనంగా సన్మానించారు. మండలంలోని ఆయా గ్రామాలలో ప్రజలు పోలీసులు దగ్గరి సంబంధాలు నెలకొనే విధంగా కృషి చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహేష్ గౌడ్ ఎస్ ఐ ని కోరారు. వివిధ రూపాలలో ప్రజలు పోలీస్ స్టేషన్కు న్యాయం కొరకు వస్తుంటారని వారికి సలహాలు సూచనలు న్యాయం జరిగే విధంగా సూచించాలని కోరారు మాజీ ఎమ్మెల్యే చతిస్గఢ్ ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం రోజు అలంపూర్ ఎస్సై వెంకటస్వామి సన్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నరసింహ మాజీ ఎంపీపీ బేగం గోకారి తదితరులు పాల్గొన్నారు.

# యువతి ఆత్మహత్య



**జడ్చర్ల, మేజర్ న్యూస్ :** జడ్చర్ల పట్టణం హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన స్ఫూర్తి (18) అనే యువతి గురువారం తెల్లవారుజామున ఆత్మహత్య చేసుకుంది. సదర యువతి ప్రముఖ జానపద గాయకుడు జంగి రెడ్డి కూతురు కావడం గమనార్హం. ఆత్మహత్యకు సంబంధించి పూర్తి వివరాలు తెలియ రాలేదని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఘనంగా శ్రీ దేవీ నవరాత్రులు ఉత్సవాలు



**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ అమరేశ్వర స్వామి దేవాలయంలో మొదటి రోజు అమ్మవారి అలంకరణ బాల త్రిపుర సుందరి దేవి భక్తులకు దర్శనం ఇచ్చింది అమ్మవారికి ఈరోజు ఇష్టమైన నైవేద్యం బూంది సెనగపప్పు పులిహోర అమ్మవారికి నైవేద్యంగా ఇవ్వడం జరిగింది పూజా కార్యక్రమం అనంతరం అన్నదాన ప్రసాద కార్యక్రమంలో పాలుపంచుకోవడం జరిగింది ఈరోజు అన్న ప్రసాద కార్యక్రమానికి విరాళంగా కాటేపల్లి అయ్యగారు శ్రీనివాస్ నెమలి శ్యామలమ్మ అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ పూజా కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులుఅయ్యారు ఈ కార్యక్రమాన్ని ఆలయ అధ్యక్షుడు గంగిశెట్టి నాగరాజు ఆలయ పూజారి పిన్నంబట్ల శ్రీ కుమార శర్మ సాయి కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండల్ చొక్కంపేట్ గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతిష్ఠించిన అమ్మవారి పూజల్లో గ్రామ యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆశీస్సులు అందరికి ఉండాలని కోరుకుంటూ అమ్మవారిని గ్రామంలో ప్రతిష్ఠించారు. తొమ్మిది రోజులపాటు అమ్మవారికి వివిధ అలంకరణలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.



**ఐజ మేజర్ న్యూస్:** ఐజ మండల కేంద్రంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దేవి శరన్నవరాత్రులలో భాగంగా తొలి రోజు పూజా కార్యక్రమాలను పట్టణ అధ్యక్షుడు చిందుకూరి సంతోష్ కుమార్ చేతుల మీదుగా గణపతి పూజ, పుణ్యాహవాచనం, కుంకుమార్చన, అభిషేకం,లక్ష్మీ గణపతి హెూమం నిర్వహించారు.అమ్మవారిని బాలా త్రిపుర సుందరిగా అలంకరించి సాయంత్రం కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా మండలి మరియు ఆర్యవైశ్య పెద్దలు పాల్గొన్నారు.



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** గురువారం తెలకపల్లి మండల పరిధిలోని శ్రీ ఆంజనేయ స్వామి రామాలయం శివాలయం ప్రగణంలో మొదటి రోజు అమ్మవారి అలంకరణ బాల త్రిపుర సుందరి దేవి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట పూజలు శ్రీకాంత్ శర్మ అయ్య గారుదంపతులు మాదంశెట్టి బాలసామి వెంకటమ్మ దంపతులు చే పూజలు చేపట్టారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దుర్గ మాత కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలో గురువారం



నాడు.దేవీ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా దేవరకద్ర మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో మరియు దేవరకద్ర అంబేద్కర్ నగర్ స్థానిక కమ్యూనిటీ హాల్ దగ్గర. అదేవిధంగా పోచమ్మ గుడి దగ్గర ప్రతిష్ఠించిన దుర్గామాత అమ్మవారికి స్థానికులు కాలనీవాసులు మహిళలు యువకులు ప్రత్యేక పూజలు.నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ చెన్నప్ప మెకానిక్ ఆంజనేయులు .రాజు నాగరాజు వాసు జర్నలిస్టు ఎల్ల స్వామి బాలకృష్ణ అంబేద్కర్. మహేశ్వరి శైలజ వరలక్ష్మి.ఆశ.సురేఖ జయ. మహిళలు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో దేవి నవరాత్రి ఉత్సవాలు



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో పాత కుర్వ గేరి వీధుల్లో గల శివా లయ దేవాలయంలో వీరశైవ లింగాయత్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మొదటిరోజు బాల త్రిపుర దేవి అవతారంలో అమ్మవారిగా అలంకరించారు.మరికల్ ఎస్సై మురళి ప్రత్యేక పూజలు నిర్వహించి.అమ్మవారి అనుగ్రహ ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని తెలిపారు. అనంతరం వీర శైవ లింగాయట్ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది .ఈ కార్యక్రమంలో వీర బసంత్. జగదీష్. అయ్యప్ప( అడ్వకేట్). కానుగంటి నారాయణ.సురిటీ చంద్రశేఖర్. పోలేమని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపరాదు: పిఎస్ఐ గాయత్రి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో పిఎస్ఐ గాయత్రి ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీ లు నిర్వహించడం జరిగింది పలు వాహనదారులకు బ్రీత్ అనలైజర్‌తో డ్రంకన్ కండిషన్ తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శిక్షణ ఎస్సై గాయత్రి మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. కావున వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదు అని వాహనదారులకు సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి జరిమానా తో పాటు జైల్ శిక్ష విధించడం జరుగుతుందని, మద్యం సేవించిన కేసులు పునరావృత్తం అయితే వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని దాంతోపాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ ఆంజనేయులు, పోలీసులు వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలపై అవగాహన : ఎస్సై బి. సురేష్



**అమరచింత, మేజర్‌న్యూస్:** సీసీ కెమెరాలను గ్రామాలలో ఏర్పాటు చేసుకోవడంతో ప్రజలందరికీ మేలు జరుగుతుందని ఎస్సై బి. సురేష్ తెలిపారు. గురువారం అమరచింత మండల పరిధిలోని మిట్ట నందిమల్లలోని గ్రామపంచాయతీ ఆవరణలో సీసీ కెమెరాల పై గ్రామస్తులకు ఎస్సై సురేష్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలందరూ ఐక్యమత్యంతో ఉండి సొంతంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నట్లయితే అనేక లాభాలు ఉన్నాయని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు రాత్రివేళల యందు దొంగతనాలకు వచ్చినట్లయితే తక్షణమే ఆ సీసీ కెమెరాలలో దొంగల ఫోటోల గుర్తింపు పోలీసులకు సునాయాసంగా దొరికేటట్లు చేస్తాయని అవగాహన కల్పించారు. గ్రామ ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సురేష్ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సర్వారెడ్డి, గ్రామస్తులు వెంకట్ రెడ్డి, కురుమన్న, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# బాగ్దాద్ షరీఫ్ యాత్రికుడికి ఘన సన్మానం

**పాలమూరు మేజర్ న్యూస్ :** ఇరాక్ దేశంలోని బాగ్దాద్ షరీఫ్ యాత్రకు వెళుతున్న జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ మత పెద్ద మౌలానా మొహి సిన్ పాషా ఖాద్రిని గురువారం జిల్లా కేంద్రంలో ఘనంగా సత్కరించారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. జిల్లా ప్రజల క్షేమం కోసం ప్రార్థించాలని కోరారు. సయ్యద్ నూరుద్దీన్ హుస్సేనీ సాదిక్, సయ్యద్ హఫీజుద్దీన్ హుస్సేనీ, సయ్యద్ మహమూద్ హుస్సేనీ, మహమ్మద్ ఖాజా ఖాన్, మహమ్మద్‌మకిన్‌అన్సారి, మహమ్మద్ హుస్సేన్ అన్సారి పాల్గొన్నారు.

## ఎల్ఓసి లెటర్‌ను అందజేసిన ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** మల్దకల్ మండల పరిధిలోని ఎల్కూర్ గ్రామానికి చెందిన బుగ్గన్నకు మెరు గైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి రూ.2లక్షలు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించి ఎల్ఓసి లెటర్ ను గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, నాయకులు ఆంజనేయులు, మోషన్న నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాలెట్ పత్రాల ముద్రణ కోసం టెండర్ ఆహ్వానం

**నారాయణపేట మేజర్‌న్యూస్:** జిల్లాలోని 280 గ్రామ పంచాయతీలగాను 2024 2వ సాధారణ ఎన్నికలకు సంబంధించి బ్యాలెట్ పత్రాల ముద్రణ కోసం అనుభవం కలిగిన అర్హులైన ఆప్ సెట్ ప్రింటింగ్ ప్రెస్ యాజమానుల నుండి సీల్డ్ కవర్ టెండర్లకు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అడిషనల్ కలెక్టర్ గురువారం రోజు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. టెండరు ధరఖాస్తు ఫారములు విడి విడిగా ఈ నెల 04 నుండి 07 మద్యాహ్నం 02:00 గంటల వరకు జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయము నందు లభిస్తాయని టెండర్ 7వ తారీఖున సాయంత్రము 3 గంటలకు అదనపు కలెక్టర్ సమక్షములో తెరువబడునట్లు తెలిపారు. టెండర్లు దాఖలు చేసిన వారు మాత్రమే హాజరు కావాలని అన్నారు. అదనపు వివరాల కోసం జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం నందు పని దినాలలో కార్యాలయ వేళల్లో సంప్రదించగలన్నారు.

## గృహ జ్యోతి పథకం కోసం ఎంపీడీఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోండి - విద్యుత్ శాఖ ఏ ఇ శ్రీశైలం



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలో ని అన్ని గ్రామాలకు సంబంధించి అర్హులు అయ్యుండి గృహజ్యోతి పథకం అందని ప్రజలందరూ దరఖాస్తులు చేసుకోవాల ని రేవల్లి మండల విద్యుత్ అధికారి శ్రీశైలం ఒక ప్రకటనలో తెలిపారు. రేవల్లి మండలంలో మొత్తంలో ఉన్న అన్నిరకాల వినియోగదా రులు కలిపి 4041 మంది వున్నారని, వారిలో గృహ వినియోగదారులలో గృహజ్యోతి పథకానికి 3514 మంది అర్హులుగా ఉన్నారని, అయితే ప్రజాపాలన కార్యక్రమం లో దరఖాస్తు చేసుకున్నవారు 2428 మందికి గృహజ్యోతి పథకం అమలు అయి ఉచిత విద్యుత్ పొందుతున్నారు. మిగతా వినియోగదారులు త్వరగా మండల ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ లో సంబంధించిన పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని విద్యుత్ శాఖ అధికారి శ్రీశైలం తెలిపారు.

## ర్యాలంపాడు గ్రామంలో ఆర్డిఓ సర్వే



**అలంపూర్ మేజర్‌న్యూస్:** ర్యాలంపాడు గ్రామంలో గురువారం రోజు జోగులాంబ గద్వాల జిల్లా ఆర్డిఓ డిజిటల్ రేషన్ కార్డు కొరకు ఇంటిటి సర్వే నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ రేషన్ కార్డు కొరకు అధికారులు పూర్తిస్థాయిలో సర్వే చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ ఆదేశాల మేరకు ర్యాలంపాడు గ్రామంలో ఆర్డిఓ సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మంజుల, ఎంపీడీవో పద్మావతి, పంచాయతీ సెక్రెటరీ, అంగన్వాడి పాల్గొన్నారు.

## నేడే పాలకమండలి ప్రమాణస్వీకారం

**అలంపూర్ మేజర్‌న్యూస్:** బాల బ్రహ్మేశ్వర స్వామి జోగులాంబ దేవి పాలకమండలి నూతన చైర్మన్గా కొంకల నాగేశ్వర్ రెడ్డి ఉదయం 9 గంటలకు బాలబ్రహ్మేశ్వర ఆలయ సమీపంలో ప్రమాణ స్వీకారం చేస్తున్నారని ఆలయ ఈవో పురేందర్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మరియు రాష్ట్ర దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు ఆలయ నూతన పాలకమండలి ప్రమాణస్వీకారం ఏర్పాట్లను చేయడం జరిగిందని తెలిపారు. నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారానికి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కార్యదర్శి సంపత్ కుమార్ జడ్పీ చైర్మన్ సరిత హాజరవుతున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇస్మాయిల్ మరియు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

## రోడ్డు భద్రత సమావేశానికి సంబంధిత శాఖల అధికారులు విధిగా హాజరు కావాలి : కలెక్టర్

### - హాజరుకాని అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేసి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రోడ్డు భద్రతా సమావేశానికి సంబంధిత అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం రోడ్డు భావనాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలక్టర్ అధ్యక్షతన రోడ్డు భద్రతా త్రైమాసిక సమావేశం నిర్వహించారు. సంబంధిత అధికారులు కొంత మంది హాజరు కాకపోవడంతో వారికి షోకాజ్ నోటీస్ జారీ చేసి వచ్చే వారం పూర్తి స్థాయి సమావేశం నిర్వహించాల్సిగా రోడ్లు భవనాలు శాఖ కార్యనిర్వహక ఇంజనీరు ను ఆదేశించారు. రోడ్డు భద్రత పై గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, వాటి అమలు పై పూర్తి నివేదికలు సమావేశంలో లిఖిత పూర్వకంగా ఇవ్వాలని ఆదేశించారు. జాతీయ రహదారి పై గుర్తించిన ప్రమాదభరిత బ్లాక్ స్పాట్ లు, తీసుకున్న భద్రత చర్యలు, హెల్మెట్ ధరించని రైడర్లు, పరిమితికి మించి ప్రయాణం చేసే వాహన చొడకుల పై వేసిన జరిమానాలు తదితర పూర్తి నివేదికలతో సమావేశానికి రావాలని ఆదేశించారు. రోడ్లు భవనాలు కార్యనిర్వహక ఇంజనీరు దేశ్యా నాయక్, పంచాయతీరాజ్ కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్య, డి.ఎస్పీ కృష్ణ కిషోర్, ఆర్.టి. ఒ మానస, జాతీయ రహదారి విభాగ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ కార్డు సర్వే పగడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్ విజయేంద్ర బోయి



**పాలమూరు మేజర్‌న్యూస్:** కుటుంబడిజిటల్ కార్డు పైలెట్ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. గురువారం ఆమె జిల్లా మహబూబ్ నగర్ నియోజకవర్గం, హన్వాడ మండలం, మాదారం గ్రామంలో ప్రారంభించిన కుటుంబ డిజిటల్ కార్డు సర్వే కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. సర్వే నిర్వహిస్తున్న టీమ్ లతో, కుటుంబ సభ్యులతో కలెక్టర్ మాట్లాడి సూచనలు చేశారు. కుటుంబ డిజిటల్ కార్డ్ పైలెట్ సర్వేకు .ప్రజలు అందుబాటులో ఉండి సర్వే బృందాలకు సహకరించి వివరాలు నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు .సర్వే బృందాలకు ఇచ్చిన డేటాను ఆయన పరిశీలించి డేటా లో ఉన్న అన్ని కాలమ్స్‌ను నింపాలని, ముఖ్యంగా వయస్సు విషయంలో ఆధార్ కార్డు ఆధారంగా ఇప్పటి వయసును రాయాలని బృందాలకు సూచించారు.కుటుంబ సభ్యులు కొరినప్పుడు మాత్రమే వేరువేరుగా వివరాలు నింపాలని సూచించారు. కాగా మాదారంలో 163 కుటుంబాలు ఉండగా, 2 సర్వే బృందాలను ఏర్పాటు చేశారు. ఒక బృందానికి డి.టి., మరో బృందానికి ఎంపీడీవోలు నాయకత్వం వహిస్తున్నారు .

## అమ్మవారికి స్వామివారికి పట్టు వస్త్రాలు అందించిన ఈఓ



**అలంపూర్ మేజర్ న్యూస్:** అష్టదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి అమ్మవారి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలు మొదటి రోజు గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. బాల బ్రహ్మేశ్వర స్వామి జోగులాంబ దేవి అమ్మవారి ఆలయాలకు వచ్చే భక్తులకు ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా స్వామివారి ఆలయంలో దర్శనం చేసుకోవడానికి ప్రత్యేక క్యూ లైన్ లను అలాగే అమ్మవారి ఆలయంలో ప్రత్యేక క్యూ లైన్ లను ఏర్పాటు చేసి భక్తులు శ్రీధర్ తీర్చుకోవడానికి అమ్మవారి స్వామి వారి ఆలయాల ముందు ప్రత్యేకంగా చలువ పందేలను ఏర్పాటు చేశారు. మొదటిరోజు ఆలయ ఈవో పురేందర్ కుమార్ ఆలయ ప్రధాన అర్చకుడు దిండిగల్ ఆనంద్ శర్మలు బాల బ్రహ్మేశ్వర స్వామి జోగులాంబ దేవి అమ్మవారి ఆలయ అర్చకులకు అందజేశారు. ఆలయాల పరిసర ప్రాంతాలలో ఆలయ అధికారులు భక్తులు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా రాత్రి సమయంలో సేద తీర్చుకోవడానికి విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. అలాగే బాల బ్రహ్మేశ్వర స్వామి జోగులాంబ దేవి గాలి గోపురాలకు ప్రత్యేకంగా విద్యుత్తు దీపాలతో అలంకరణ చేయడం జరిగింది. వివిధ దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు అలాగే ప్రత్యేకంగా వీఐపీలు అమ్మవారిని స్వామివారిని దర్శించుకోవడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల కొరకు త్రాగునీటిని ఆలయ అధికారులు క్యూ లైన్ లో ఏర్పాటు చేయడం జరిగింది.

## నీట్ మరియు ఎమ్‌సెట్ ఎంట్రెన్స్ శిక్షణా తరగతులను పరిశీలించిన ఎమ్మెల్యే

**మహబూబ్నగర్ మేజర్‌న్యూస్:** జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ బాలుర మరియు బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న నీట్ మరియు ఎమ్‌సెట్ ఎంట్రెన్స్ శిక్షణా తరగతులను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వారాంతపు పరీక్షలు ఎన్ని నిర్వహించారని లెక్చరర్స్‌ను అడిగి తెలుసుకున్నారు. అందులో ఎక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులను అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఇంకా బాగా కష్టపడి చదవాలని, ఏ సమస్యలు ఉన్నా మా దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బాలుర కళాశాల కళాశాల ప్రిన్సిపాల్ భగవంతాచారి, బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ యండి ఫారుఖ్, లెక్చరర్స్ హరికృష్ణ, నగేష్, కవిత, నరేష్ , డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కౌన్సిలర్ ఖాజా , జాజి మొగ్గ నర్సింహులు, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న ఇద్దరు కానిస్టేబుళ్ల సస్పెన్షన్

### - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న %ూజ%: 2398 రాకేష్ హైదరాబాద్‌కు గణేష్ బందోబస్తు వెళ్లి బందోబస్తు పూర్తయిన తర్వాత తిరిగి మళ్ళీ పోలీస్ స్టేషన్లో రిపోర్టు చేయనందున %జజూా =బశ్రీవం% ప్రకారం నిబంధనలకు విరుద్ధంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం (బిజినెస్) చేస్తున్నందున పోలీసు కానిస్టేబుల్ రాకేష్‌ను ఎస్పీ.రావుల గిరిధర్ గురువారం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా పానగల్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న %ూజ%: 2234 రామకృష్ణ ఎక్కువ అప్పులు చేసి ఆర్థిక ఇబ్బందుల్లో ఉండి, అధికారుల నుండి ఎటువంటి అనుమతి లేకుండా, విధులకు హాజరుకానందున పోలీసు కానిస్టేబుల్ రామకృష్ణ ను శాఖపరమైన క్రమశిక్షణ చర్యల్లో భాగంగా అంతర్గత విచారణలో ఉద్యోగుల తప్పిదం ఉందని ఉద్యోగులను విధుల నుండి తొలగిస్తూ( సస్పెండ్ చేస్తూ) జిల్లా ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. పోలీసు అధికారుల పనితీరును, సమాజంలో వారి ప్రవర్తనను పోలీస్ శాఖ నిశితంగా పరిశీలిస్తుందని, పోలీస్ శాఖలో పనిచేస్తూ ఇలాంటి చర్యలను ఎవరు చేసినా ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.


**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య www.suryaa.com లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు **8008622757**